

యోగాంధ్రాలో యుద్ధ విమానాల ప్రదర్శన



- వేదికపై ప్రధానితో పాటు గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం, ఆయుష్ కేంద్ర మంత్రి
- కార్యక్రమం 6.30 గంటలకు మొదలై 7.50 గంటలకు ముగింపు
- నరేంద్రమోదీ ప్రసంగం 15 నిమిషాలు

విశాఖపట్నం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): రామకృష్ణా బీచ్‌లో శనివారం నిర్వహించే యోగాంధ్రాలో తూర్పు నౌకాదళం వైమానిక ప్రదర్శన చేయనుంది. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వేదిక వద్దకు చేరుకొని కార్యక్రమం ప్రారంభించే ముందు అంటే 6.31 గంటలకు విమానాల బృందం ఆకాశంలో 'ఫ్లై పాస్ట్' చేస్తుంది. ఆ తరువాత కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి జాదవ్ ప్రతాప్‌రావ్ గణపతిరావు నాలుగు నిమిషాలు ప్రసంగిస్తారు. ఆ తరువాత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్‌కల్యాణ్ రెండు నిమిషాలు, ఆపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాలుగు నిమిషాలు మాట్లాడతారు. చివరిగా ప్రధాని నరేంద్రమోదీ 15 నిమిషాలు ప్రసంగించి ఏడు గంటల కల్లా ముగిస్తారు. గిన్నిస్ బుక్ రికార్డు కోసం 7.01 గంటలకు యోగాసనాలు ప్రారంభించి 7.45 గంటల వరకు కొనసాగిస్తారు. ప్రతి ఆసనం ఒక నిమిషం పాటే ఉంటుంది. ఆ తరువాత యోగా పోటీలు విజేతలైన వారిని అభినందిస్తారు. 7.55 గంటలకు వేదిక నుంచి ప్రధాని బయలుదేరి ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ మైదానానికి వెళతారు. అక్కడకు ఎనిమిది గంటలకు వెళ్లి పది నిమిషాలు పాటు గిరిజన విద్యార్థులు చేసే సూర్య నమస్కారాలు తిలకిస్తారు. అక్కడి నుంచి 8.15 గంటలకు బయలుదేరి నేవీ గెస్ట్ హౌస్‌కు వెళ్లిపోతారు. సీఎం చంద్రబాబునాయుడు కలెక్టరేట్‌లో, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పోర్టు గెస్ట్‌హౌస్‌లో, ఐటీ మంత్రి లోకేశ్ పార్టీ ఆఫీసులో, గవర్నర్ నోవాటెల్ హోటల్‌లో బస చేస్తారు.

కోస్టల్ బ్యాటరీ నుంచి వీఐపీలకు ప్రవేశం

ప్రధాన వేదికకు వచ్చే వీఐపీలకు కోస్టల్ బ్యాటరీ, నోవాటెల్ వద్ద నుంచి ప్రవేశానికి ఏర్పాట్లు చేశారు. మిగిలిన వారిని అటువైపు అనుమతించరు. తిరిగి వీఐపీలు వెళ్లడానికి కూడా అదే మార్గం ఉపయోగించనున్నారు.



ఆర్కే బీచ్‌రోడ్డులో గురువారం ఉదయం యోగాసనాలు సాధన చేస్తున్న మంత్రులు డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, జనార్దనరెడ్డి, సత్యకుమార్, సవిత, యోగాంధ్ర నోడల్ అధికారి ఎంటీ కృష్ణబాబు



ఏయూలో విదేశీ విద్యార్థుల యోగా సాధన

గిన్నిస్ రికార్డుపై గురి

బీచ్‌రోడ్డులో 3.6 లక్షల మందితో యోగా

29.8 కిలోమీటర్లు...

326 కంపార్టుమెంట్లు

- పార్క్ హోటల్ వరకు కంపార్టుమెంట్‌కు వెయ్యి మంది
- ఆపై 672/1350 మంది
- ప్రతి కంపార్ట్‌మెంట్‌కు 30 మంది సేవకులు

విశాఖపట్నం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): **అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం 'యోగాంధ్ర' పేరుతో నగరంలో నిర్వహిస్తున్న కార్యక్రమంతో గిన్నిస్ రికార్డు నెలకొల్పాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యత్నిస్తున్నాయి.**

ఇందుకోసం ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకూ 29.8 కి.మీ. పొడవున పచ్చటి తివాచీలు పరిచి యోగాసనాలు వేసేందుకు ఏర్పాట్లుచేశారు. ఒక్క బీచ్ రోడ్డులోనే మొత్తం 3.6 లక్షల మందితో యోగాసనాలు వేయించాలనేది లక్ష్యం. ఇందుకోసం 326 కంపార్టుమెంట్లు పెట్టారు. ఆర్కే బీచ్ నుంచి పార్క్ హోటల్ వరకూ ప్రతి కంపార్టుమెంట్‌కు కేవలం

... మిగతా 4వ పేజీలో



యోగా డే సందర్భంగా ఆర్కే బీచ్‌రోడ్డులో ఏర్పాటు చేసిన గ్రీన్ కార్పెట్, విద్యుద్దీపాలంకరణ



ఆర్కే బీచ్‌రోడ్డులో ప్రధాన వేదిక

ఏయూలో 26,395 మంది గిరిజన విద్యార్థులతో సూర్య నమస్కారాలు

- పరిశీలించనున్న పీఎం నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు

విశాఖపట్నం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా 26,395 మంది గిరిజన విద్యార్థులతో సూర్య నమస్కారాలు చేయించే కర్యాక్రమం ఏర్పాటు చేస్తున్నారు. ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ మైదానంలో ఈ ప్రదర్శన ఉంటుంది. ఆ రోజున వర్షం పడితే బీచ్‌రోడ్డులో కార్యక్రమం రద్దు చేసి మొత్తం కార్యక్రమం ఇదే వేదిక వద్ద నిర్వహిస్తారు. వాతావరణం అనుకూలంగా ఉంటే...బీచ్ రోడ్డులో గిన్నిస్ రికార్డు పూర్తయిన తరువాత ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబునాయుడులు ఏయూకు వచ్చి విద్యార్థుల సూర్య నమస్కారాలను పది నిమిషాల పాటు పరిశీలిస్తారు. కాగా శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు ఐటీ శాఖా మంత్రి నారా లోకేశ్ ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానానికి వెళ్లి ఏర్పాట్లు పరిశీలిస్తారు. గిరిజన విద్యార్థులను ఏజెన్సీలోని 106 పాఠశాలల నుంచి 495 బస్సుల్లో విశాఖపట్నం తీసుకువస్తున్నారు.

యోగాంధ్రలో పాల్గొనడం ఎలాగంటే...

విశాఖపట్నం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): రామకృష్ణా బీచ్‌లో శనివారం ఉదయం నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం (యోగాంధ్రా) కార్యక్రమానికి చేరుకోవడం ఎలా?...అనే దానిపై చాలామందిలో సందేహాలు ఉన్నాయి. నగరంలో ఎవరైనా సరే ఈ కార్యక్రమానికి హాజరు కావాలంటే... తప్పనిసరిగా వారు ఉంటున్న వార్డు సచివాలయానికి వెళ్లి పేరు నమోదు చేసుకోవాలి. ప్రతి వార్డుకు ప్రభుత్వం కేటాయించిన వాహనాలు వచ్చి నిర్దేశించిన ప్రాంతానికి తీసుకువెళతాయి.

వార్డులకు వాహనాలు...

ప్రతి వార్డు నుంచి పాల్గొనే వ్యక్తుల సంఖ్యను బట్టి వాహనాలు కేటాయించారు. సభ్యులు బీచ్‌లో ఏ నంబరు కంపార్టుమెంట్లోకి వెళ్లాలనేది కూడా అధికారులు ఇప్పటికే సమాచారం అందించారు.వార్డు సచివాలయ సిబ్బంది అన్నీ చూసుకుంటారు. బస్సు ఎక్కించడం దగ్గర నుంచి కంపార్టు మెంట్‌కు తీసుకువెళ్లి, అక్కడ మళ్లీ రిజిస్టర్ చేయించి, కిట్లు అందిస్తారు. కార్యక్రమం ముగిసిన తరువాత మళ్లీ బస్సు ఎక్కడ ఆగిందో అక్కడికే వెళ్లాల్సి ఉంటుంది. అక్కడి నుంచి తిరిగి వార్డుకు తీసుకువెళతారు. వాహనాల పార్కింగ్ కోసం 75 ప్రాంతాలను ఎంపిక చేశారు. నిర్దేశిత సమయానికి వార్డులో బస్సు ఎక్కకపోతే బీచ్ రోడ్డుకు చేరడం కష్టం. సచివాలయ సిబ్బంది శుక్రవారం రాత్రి నుంచే ప్రతి ఒక్కరికి ఫోన్లు చేసి టచ్‌లో ఉంటారు. వారితోనే సమన్వయం చేసుకోవాలి.విద్యార్థులు, యువతీ యువకులు, ఆసక్తికలిగినవారు ఎవరైనాసరే సచివాలయంలో రిజిస్టర్ చేసుకుంటనే బీచ్‌రోడ్డులో కార్యక్రమానికి వెళ్లడానికి అవకాశం ఉంటుంది.

వేకువజామున 3 గంటలకే వేకప్ కాల్

- కాలకృత్యాలు తీర్చుకుని వార్డులో నిర్దేశించిన ప్రాంతానికి చేరుకోవాలి
- 4.30 గంటల నుంచే బస్సుల్లో బీచ్‌రోడ్డుకు తరలింపు
- కంపార్టుమెంట్ వద్ద క్యూఆర్ కోడ్ స్కానింగ్
- ప్రతి ఒక్కరికీ టీ షర్ట్, అల్పాహారంతో కూడిన ప్యాకెట్ అందజేత

విశాఖపట్నం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): **బీచ్ రోడ్డులో అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనే వారికి శనివారం ఉదయం మూడు గంటలకే వార్డు సచివాలయం నుంచి 'వేకప్ కాల్' వస్తుంది. ఆ ఫోన్ రాగానే నిద్ర లేచి కాలకృత్యాలు తీర్చుకొని సూచించిన ప్రదేశానికి చేరుకోవాలి. వార్డు నుంచి ఉదయం 4.30 గంటలకే బస్సులు బీచ్‌రోడ్డుకు బయలుదేరతాయి. 5.30 గంటల తరువాత బీచ్‌కు వచ్చే బస్సులను భద్రతా కారణాల రీత్యా అనుమతించరు. అందుకని ఉదయం ఐదు గంటల కల్లా నగరంలో అన్ని బస్సులు నిర్దేశించిన ప్రాంతానికి చేరుకోవలసి ఉంటుంది.**

- బస్సును పార్కింగ్‌లో నిలిపిన తరువాత అందరినీ వార్డు సిబ్బంది నిర్దేశించిన కంపార్టుమెంట్ల వద్దకు తీసుకువెళతారు.
- అక్కడ ప్రతి ఒక్కరికీ స్టిక్కర్ అంటించి దానిపై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తారు. అది గిన్నిస్ బుక్ రికార్డు కోసం ఉపయోగపడుతుంది. ఆ తరువాత కంపార్టుమెంట్‌లో నిర్దేశించిన ప్రాంతానికి పంపుతారు. అక్కడ యోగాసానాలు వేయడానికి మ్యాట్ సిద్ధంగా ఉంది.
- మ్యాట్‌పై కూర్చోగానే 'యోగాంధ్ర' టీ షర్ట్, అల్పాహారంతో కూడిన ఒక ప్యాకెట్ ఇస్తారు. అందులో బిస్కెట్, బత్తాయి, అరటిపండు వంటివి ఉంటాయి. ఓఆర్ఎస్ బాటిల్ కూడా ఇస్తారు.
- కార్యక్రమం ముగిసిన తరువాత అల్పాహారం అక్కడే తీసుకోవాలి.
- కంపార్టుమెంట్ నుంచి తిరిగి బస్సు దిగిన ప్రాంతానికి చేరుకోవాలి. అక్కడి నుంచి వార్డుకు తీసుకువెళతారు.
- కార్యక్రమం ముగిసే వరకు వార్డు సచివాలయ సిబ్బందితో టచ్‌లో ఉండాలి.
- కంపార్టుమెంట్‌కు పక్కనే టాయిలెట్, తాగునీటి సదుపాయం ఉంటాయి.



బీచ్ రోడ్డులో కంపార్టుమెంట్ల ఏర్పాటు



ఆర్టీసీ ఏసీ బస్సులో ప్రయాణికులతో మాట్లాడుతున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజల అవసరాలకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంపు

- విశాఖకు 100 ఎలక్ట్రిక్ బస్సులు
- రోడ్డు రవాణా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

విశాఖపట్నం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రజల రవాణా అవసరాలకు అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచుతున్నామని రాష్ట్ర రోడ్డు, రవాణా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ద్వారకా బస్ స్టేషన్‌లో సీఎంఆర్, స్టాల్స్ అసోసియేషన్ సహకారంతో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాటాడుతూ గతంలో ద్వారకా బస్ స్టేషన్‌ను సందర్శించినప్పుడు సీసీ కెమెరాలు ఏర్పాటుచేస్తే నేరాలను నియంత్రించవచ్చునని ప్రయాణికులు, పోలీసులు, మీడియా ప్రతినిధులు చెప్పారన్నారు. ఆ మేరకు వీటిని ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. విశాఖకు ... మిగతా 4వ పేజీలో

నగరానికి చేరుకున్న గవర్నర్



గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు స్వాగతం పలుకుతున్న మేయరు పీలా శ్రీనివాసరావు

విశాఖపట్నం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ మూడు రోజుల పర్యటన నిమిత్తం గురువారం రాత్రి నగరానికి చేరుకున్నారు. ఆయనకు ఎయిర్‌పోర్టులో మేయర్ పీలా శ్రీనివాసరావు, కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిరప్రసాద్, ఇతర అధికారులు స్వాగతం పలికారు. విమానాశ్రయం నుంచి గవర్నర్ నోవాటెల్ హోటల్‌కు చేరుకుని బస చేశారు. శుక్రవారం సాయంత్రం హోటల్ నుంచి ఐఎన్ఎస్ డేగా (నేవీ ఎయిర్ స్టేషన్)కు వెళ్లి ప్రధానమంత్రికి స్వాగతం పలుకుతారు. ఆ తరువాత తిరిగి హోటల్‌కు చేరుకుంటారు. 21వ తేదీ ఉదయం ఆర్కే బీచ్‌కు చేరుకుని ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబునాయుడు, ఇతర ప్రముఖులతో కలిసి అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొంటారు. ఉదయం 11.30 గంటలకు ఐఎన్ఎస్ డేగాకు వెళ్లి 11.50 గంటలకు ప్రధానికి వీడ్కోలు పలుకుతారు. తిరిగి హోటల్‌కు చేరుకుని ఆ మరుసటిరోజు అంటే ఆదివారం ఉదయం 7.55 గంటలకు ఎయిర్‌పోర్టుకు చేరుకుని 8.25 గంటలకు విమానంలో విజయవాడ వెళతారు.

నేడు, రేపు పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు సెలవు

విశాఖపట్నం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్ర, శనివారాలు జిల్లాలోని అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు సెలవు ప్రకటించారు. చివరకు కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోని కేంద్రీయ విద్యాలయాలకు కూడా ఈ ఆదేశాలు వర్తిస్తాయని అధికారులు పేర్కొన్నట్టు డీఈవో ప్రేమ్‌కుమార్, ఇంటర్‌బోర్డు ఆర్ఐవో మురళీధర్ వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఆదేశాలు ఉల్లంఘించి పాఠశాలలు, కళాశాలలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు.

5 లక్షల మంది సమీకరణ

- 9,995 వాహనాలు,75 పార్కింగ్ కేంద్రాలు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)




యోగాసనాల్లో పాల్గొనే వారికి అందించేందుకు సిద్ధం చేసిన స్నాక్స్

బీచ్ రోడ్డుతో పాటు నగరంలో వేర్వేరు ప్రాంతాల్లో శనివారం నిర్వహిస్తున్న 'యోగాంధ్ర'కు ఐదు లక్షల మందిని సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందుకోసం 9,995 వాహనాలు సమకూర్చారు. ఆర్టీసీ బస్సులతో పాటు విద్యా సంస్థలు, పారిశ్రామిక సంస్థలు, టూర్స్ అండ్ ట్రావెల్స్ బస్సులను తీసుకున్నారు. వీటిని నియోజకవర్గాలు, గ్రామాలు, వార్డుల వారీగా కేటాయించారు. ఇవన్నీ శుక్రవారం రాత్రి నిర్దేశిత ప్రాంతాలకు చేరిపోతాయి. అక్కడి నుంచి ఉదయం మూడు గంటల నుంచే ప్రారంభమై 5.30 గంటలలోపు బీచ్‌రోడ్డులో నిర్దేశించిన పార్కింగ్ కేంద్రాలకు చేరుతాయి. వీటి కోసం 75 పార్కింగ్ కేంద్రాలు ఏర్పాటుచేశారు. వీటిలో 2,500 ఆటోలు, 200 మాక్సీ క్యాబ్‌లు ఉండగా మిగిలినవన్నీ బస్సులు. బీచ్‌రోడ్డులో 3.5 లక్షల మంది కోసం ఏర్పాట్లు చేయగా, గురువారం ఉదయానికి 1.9 లక్షల మంది పేర్లు రిజిస్టర్ చేసుకున్నారు. బీచ్‌రోడ్డులో మొత్తం 326 కంపార్ట్‌మెంట్లు ఏర్పాటుచేశారు. వాటికి అనుబంధంగా 4,280 టాయిలెట్లు పెట్టారు. మొత్తం 5 లక్షల మంది టీ షర్టులు ఇవ్వాలని నిర్ణయించగా, ఇప్పటివరకు ... మిగతా 4వ పేజీలో

నేడు, రేపు చేపల వేటపై ఆంక్షలు

విశాఖపట్నం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ నుంచి భీమిలి వరకూ శుక్ర, శనివారాల్లో చేపల వేట నిలుపు చేయాలని మత్స్యకారులను మత్స్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మణరావు కోరారు. రామకృష్ణా బీచ్ నుంచి భీమిలి వరకూ శనివారం నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రధాని నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబునాయుడు తదతర ప్రముఖులు వస్తున్న నేపథ్యంలో భద్రతా కారణాల రీత్యా ఈ నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. మత్స్యకారులు దీనికి సహకరించాలని కోరారు.

నేడు సీఎం రాక



- రాత్రికి కలెక్టరేట్ ప్రాంగణంలో బస
- రేపు ఉదయం ఆర్కే బీచ్‌రోడ్డులో యోగా దినోత్సవానికి హాజరు

విశాఖపట్నం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శుక్రవారం సాయంత్రం నగరానికి చేరుకుంటారు. గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి 4.45 గంటలకు బయలుదేరి 5.30 గంటలకు విశాఖపట్నం చేరుకుని, అక్కడ నుంచి ఆరుగంటలకు ఐఎన్ఎస్ డేగాకు వెళతారు. యోగా దినోత్సవంలో పాల్గొనేందుకు వస్తున్న ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి సాయంత్రం 6.45 గంటలకు స్వాగతం పలుకుతారు. అనంతరం ఏడు గంటలకు రోడ్డు మార్గంలో బయలుదేరి తూర్పు నౌకాదళానికి చెందిన ఆఫీసర్స్ మెస్‌కు వెళ్లి రాత్రి 7.30 గంటల వరకూ ఉంటారు. రాత్రి 7.30 గంటలకు బయలుదేరిఎనిమిది గంటలకు కలెక్టరేట్‌కు చేరుకుని, అక్కడ బస్సులో బస చేస్తారు. శనివారం ఉదయం 6.10 గంటలకు బయలుదేరి ఆర్కే బీచ్‌కు చేరుకుని, గవర్నర్, ప్రధానమంత్రికి స్వాగతం పలుకుతారు. ఉదయం 6.30 గంటల నుంచి 7.50 గంటల వరకూ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొంటారు. అనంతరం ఎనిమిది గంటలకు కలెక్టరేట్‌కు చేరుకుని, 11.20 గంటల వరకూ బస్సులోనే ఉంటారు. ఆ తరువాత ఐఎన్ఎస్ డేగాకు వెళ్లి, 11.45 గంటలకు ప్రధానికి వీడ్కోలు పలుకుతారు. అక్కడ నుంచి తిరిగి ఎయిర్‌పోర్టుకు చేరుకుని 12.40 గంటలకు విమానంలో హైదరాబాద్ వెళతారు.



బీచ్ రోడ్డులో ఎండాడ వద్ద గ్రీన్ తివాచీ



తిమ్మాపురంలో ఏపీఎఫ్ఎస్‌సీసీ పక్కనున్న ఖాళీ స్థలంలో విద్యుత్ లైట్లు



ప్రేమ సమాజం భూముల్లో చేసిన ఏర్పాట్లు

బీచ్ రోడ్డులో శరవేగంగా ఏర్పాట్లు

భీమునిపట్నం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి) : బీచ్‌రోడ్‌లో యోగాంధ్ర కార్యక్రమానికి ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. నాలుగు లేన్ల రోడ్‌లో రెండు లైన్లలో కంపార్టుమెంట్లు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి కంపార్టుమెంట్‌లో డిజిటల్ స్ర్కీన్, ప్రొజెక్టర్ అమర్చారు. మధ్యలో యోగాసన డయాస్ ఏర్పాటు చేశారు. భీమిలి పరిధిలో చేపల తిమ్మాపురం నుంచి భీమిలి బీచ్ రోడ్‌లో మార్లిన్ కే రెస్టారెంట్ వరకూ తొలుత 70 కంపార్టుమెంట్లు ఏర్పాటు చేయగా పాల్గొనేవారి సంఖ్య పెరగడంతో మరో నాలుగు కంపార్ట్‌మెంట్‌లను అదనంగా పెంచారు. శ్రీకాకుళం, విజయనగరం నుంచి వచ్చే వారి బస్సులకు పార్కింగ్ స్థలాలుగా బిల్డింగ్ సొసైటీ స్థలం, మార్లిన్ కే రెస్టారెంట్ సమీపంలో ఖాళీగా వున్న స్థలం, కాపులుప్పాడ వుడా లేఅవుట్‌లో సోమన్నపాలెం వెనుక ప్రదేశం, నేరెళ్లవలసలో ఖాళీగా వున్న లేఅవుట్ స్థలం, తొట్లకొండపై భాగంలో ఉన్న స్థలాన్ని కేటాయించారు. అలాగే ఒక్కొక్క కంపార్టు



గీతం క్రీడా మైదానంలో చేపట్టిన ఏర్పాట్లు

మెంట్‌కు నాలుగు మొబైల్ టాయిలెట్లు, ఇద్దరు వర్కర్లు, ఒక సూపర్‌వైజర్‌ను నియమించారు. ప్రతి కంపార్టుమెంట్ వద్ద ఆరు డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేస్తున్నారు. అడుగడుగుకు పోలీసులను బదోబస్తు పెట్టారు. ప్రతి కంపార్టుమెంట్ వద్ద తాగునీరు అందుబాటులో ఉంచుతున్నారు. ప్రతి సెంట్రల్ లైటింగ్ స్తంభానికి మైక్ హారన్లు, ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేశారు.

సాగర్‌నగర్ : రుషికొండ గీతం డీమ్డ్ విశ్వవి



నేరేళ్లవలస లేఅవుట్‌లో ఎ-89 కంపార్ట్‌మెంట్

ద్యాలయం క్రీడా మైదానంలో వేలాది మంది యోగా చేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు. అలాగే ప్రేమ సమాజం భూముల్లోనూ యోగా నిర్వహణకు భారీ ఎత్తున ఏర్పాట్లు జరిగాయి. గుడ్లవానిపాలెం బీచ్ రోడ్డు నుంచి సాగర్‌నగర్, రుషికొండ, ఐటీ జంక్షన్ తదితర తీర ప్రాంతాల్లో వన్‌వేలో వాహనాలు నడుస్తుండగా మరోవైపు యోగా నిర్వహణకు గ్రీన్ తివాచీలు, పెద్ద పెద్ద ఎల్‌ఈడీ స్ర్కీన్‌లు, స్టేజ్‌లు, ఎక్కడికక్కడ మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. పలుచోట్ల అదనంగా విద్యుత్ దీపాలు, సముద్రంలో కెరటాలు రాత్రి వేళ కనిపించేలా లైట్లు అమర్చారు.

బ్లాక్‌లుగా విభజన

సాగర్‌నగర్ బీచ్ రోడ్డులో సి 41, 42, 43, 44 వరకు ఇస్కాన్ ఎదురుగా, సి 45 నుంచి 46, 47, 48 బ్లాక్ వరకు, సి 49 నుంచి 50, 51, 52 వరకు రాడిసన్ బ్లూ వరకు, సి 53, 54, 55, 56, 57, 58, 59 వరకు గాయత్రీ విద్యా పరిషత్, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సి 60, 61, 62, చిన్న రుషికొండ బీచ్ రోడ్డు వరకు, సి 63, 64, 65 పెద్ద రుషికొండ వరకు యోగా సెంటర్లకు కేటాయించారు.

ఎండాడ : జీవీఎంసీ 8, 9 వార్డుల్లో ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. బీచ్ రోడ్డుతో పాటు ఎండాడ లా కళాశాల రోడ్డులోని ఐటీ కూడలి వరకు మరుగుదొడ్లు ఏర్పాటు, ఎల్‌ఈడీ దీపాలు ఏర్పాటు చేశారు.

నేడు, రేపు ట్రాఫిక్ ఆంక్షలు

విశాఖపట్నం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): నగరంలో శనివారం అంతర్జాతీయ యోగా డే వేడుకలు నిర్వహిస్తున్న రెండు రోజుల పాటు (శుక్ర, శనివారాలు) ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్టు పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చీ ఒక ప్రకటనలో వెల్లడించారు. లక్షలాది మంది పాల్గొంటున్న కార్యక్రమం అయినందున ఎవరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు.

● బీచ్‌రోడ్డులో యోగా చేసేందుకు వచ్చే ప్రముఖులు తమ వాహనాలను ఏపీఐఐసీ మైదానంలో పార్కింగ్ చేసి, అక్కడి నుంచి కాలినడకన విశ్వప్రియ ఫంక్షన్ హాల్‌కు చేరుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ వర్షం పడినట్టయితే యోగా వేదిక ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌కు మారుతుంది. అటువంటి సందర్భంలో వీఐపీల వాహనాలు మద్దిలపాలెం ఆర్చ్‌లో నుంచి ప్రవేశించి భాస్కర హాస్టల్ వద్ద పార్క్ చేసుకోవాలి.

● శ్రీకాకుళం జిల్లా నుంచి వచ్చేవారు తమ వాహనాలతో తగరపువలస మీదుగా భీమిలి వైపు వెళ్లి...తమకు కేటాయించిన కంపార్టుమెంట్‌లకు చేరుకోవాల్సి ఉంటుంది.

● విజయనగరం నుంచి వచ్చేవారు బోయిపాలెం వద్ద ఎడమ వైపు తిరిగి బీచ్‌రోడ్డుకు చేరుకుని వారికి కేటాయించిన కంపార్టుమెంట్‌లకు చేరుకోవాల్సి ఉంటుంది.

● అనకాపల్లి, పెందుర్తి, వేపగుంట వైపుల నుంచి వచ్చేవారంతా తమ వాహనాల్లో అడవివరం, హనుమంతవాక, ఎండాడ, లా కాలేజీ రోడ్డు మీదుగా బీచ్‌రోడ్డుకు చేరుకుని వారికి కేటాయించిన కంపార్టుమెంట్‌లకు చేరుకోవల్సి ఉంటుంది.

● అల్లూరి జిల్లా నుంచి వచ్చేవారంతా బీఆర్‌టీఎస్ రోడ్డులో వేపగుంట, హనుమంతవాక మీదుగా ఎంవీపీ డబుల్ రోడ్డుకు చేరుకుని విశాఖ కంటి ఆస్పత్రి రోడ్డు ద్వారా లేదంటే విష్ణు హోండా జంక్షన్ మీదుగా మద్దిలపాలెం జంక్షన్‌కు చేరుకుని ఏయూ ఇంజనీరింగ్ మైదానంలో వాహనాలను పార్కింగ్ చేసి కేటాయించిన ప్రాంగణాలకు వెళ్లాల్సి ఉంటుంది.

● ఆర్కే బీచ్ నుంచి భీమిలి బీచ్ వరకూ యోగాలో పాల్గొనేందుకు వచ్చేవారంతా జాతీయ రహదారి మీదుగా ప్రయాణం చేసి ఎంవీపీ డబుల్ రోడ్డు, వెంకోజీపాలెం, విశాఖ వ్యాలీస్కూల్, ఎండాడ, లాకాలేజీరోడ్డు, మారికవలస, బోయపాలెం ప్రాంతాల్లో గల మార్గాల ద్వారా బీచ్‌రోడ్డుకు చేరుకుని తమకు కేటాయించిన పార్కింగ్ స్థలాల్లో వాహనాలను నిలిపి, కేటాయించిన కంపార్టుమెంట్లలోకి వెళ్లాల్సి ఉంటుంది.

వాహనాలు మళ్లింపు..

ఆర్కే బీచ్‌రోడ్డులోకి ఈనెల 20, 21 తేదీల్లో సాధారణ వాహనదారులకు, సందర్శకులకు ప్రవేశం లేదు. నిర్దేశిత పాస్‌లు ఉన్నవారు మాత్రమే తమకు కేటాయించిన ప్రాంతంలో వాహనాలు పార్కింగ్ చేసి కంపార్టుమెంట్లకు వెళ్లాలి.

- ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకూ బీచ్ రోడ్డును అనుకుని ఉన్న వివిధ కాలనీల్లో నివాసం ఉంటున్న ప్రజలు ఈ నెల 20వ తేదీ రాత్రి 12 నుంచి ఈనెల 21వ తేదీ రాత్రి 12 గంటల వరకు వాహనాల ద్వారా బీచ్ రోడ్డు వైపు రాకూడదు.

●ఆనందపురం ఫ్లైఓవర్ నుంచి నగరంలోకి భారీ వాహనాలను అనుమతించబడువు. ఆనందపురం జంక్షన్ నుంచి డైవర్షన్ తీసుకుని పెందుర్తి, అనకాపల్లి మీదుగా జాతీయ రహదారిపైకి వెళ్లాల్సి ఉంటుంది.

●అనకాపల్లి నుంచి వచ్చే భారీ వాహనాలు (నిత్యావసర వస్తువులు మినహా) నగరంలోకి ప్రవేశించడానికి వీల్లేదు.

●పెందుర్తి జంక్షన్ నుంచి నగరంలోకి భారీ వాహనాలు ప్రవేశం నిషిద్ధం

●మద్దిలపాలెం ఇంజనీరింగ్ కాలేజీ ఆర్చ్ నుంచి త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌వైపు వీఐపీ వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుంది.

యోగాంధ్రతో విశాఖకు విశ్వ ఖ్యాతి

- నియోజకవర్గం నుంచి భారీగా జన సమీకరణ
- 800 బస్సుల్లో 70 వేల మంది తరలింపు
- మూడు మండలాల నాయకులతో ఎమ్మెల్యే గంటా సమావేశం



సాంకేతిక కళాశాలలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు



భీమిలిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, పక్కన మంత్రి నారాయణ, తదితరులు

భీమునిపట్నం/ఆనందపురం/పద్మనాభం జూన్ 19 (ఆంధ్రజ్యోతి) : యోగాంధ్ర కార్యక్రమంతో విశాఖ ఖ్యాతి విశ్వ వ్యాప్తం కానుందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఆయన భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులతో యోగాంధ్ర సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేస్తున్నారంటే ఎంతటి ప్రాధాన్యత కలిగినదో అర్థం చేసుకోవాలని కోరారు. భారీ మెజారిటీ స్థాయిలో జన సమీకరణ చేయాలన్నారు. నియోజకవర్గంలోని 127 సచివాలయాలకు 800 బస్సులను కేటాయించారని, సుమారు 70 వేల మందిని తీసుకురావాలని చెప్పారు.ప్రతిఒక్కరూ బాధ్యతగా, స్వచ్ఛందంగా తరలిరావాలని తెలిపారు. ఈ సమావేశాల్లో రాష్ట్ర మంత్రులు నారాయణ, డోలా బాల వీరాంజనేయస్వామి, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, గుంటూరు డీసీసీబీ చైర్మన్ ఎం. మల్లికార్జున్, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, యువ నాయకుడు గంటా రవితేజ, జనసేన ఇన్‌ఛార్జి పంచకర్ల సందీప్, కోరాడ రమణ, కాళ్ళ నగేష్‌కుమార్, కసిరెడ్డి దామోదరరావు, కురిమిన లీలావతి, కాళ్ళ సత్యనారాయణ, బీఆర్‌బీ నాయుడు, తాత్రాజు అప్పారావు, మీసాల సత్యనారాయణ, గాడు చిన్నికుమారి లక్ష్మి, గంటా నూకరాజు, సరగడ అప్పారావు, గాడు వెంకటప్పడు, రాజు, గాడు అప్పలనాయుడు, గొలగాని నరేంద్రకుమార్, ఎంపీడీవోలు విజయ్‌కుమార్, జానకి, భీమిలి జడ్సీ అయ్యప్పనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

2.39 కోట్ల మంది రిజిస్ట్రేషన్

విశాఖపట్నం : బీచ్ రోడ్డులో జరిగే యోగా దినోత్సవంతో విశాఖకు విశ్వఖ్యాతి లభిస్తుందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. ఎంవీపీ కాలనీలోని గంటా స్వగృహంలో వారు విలేకరులతో మాట్లాడారు. యోగాపై ఇప్పటివరకు 1.53 లక్షల మందితో నిర్వహించిన కార్యక్రమం గిన్నిస్ రికార్డ్‌గా ఉందని, దాన్ని అధిగమిస్తూ ఇప్పుడు 3.5 లక్షల మందితో చేస్తున్నామన్నారు. ఇప్పటికే 2.39 కోట్ల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు.

పద్మనాభంలో...

పద్మనాభం/రూరల్ : మండలంలోని పలు గ్రామాల్లో యోగాసనాలు వేశారు. పద్మనాభం, రెడ్డిపల్లి, పొట్నూరు, శేరిఖండం, రేవిడి, బీఆర్ తాళ్లవలస గ్రామాల్లో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కె. దామోదరరావు, టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎం. నందీశ్వరరావు, ఐటీడీపీ అధ్యక్షుడు సూర్యనారాయణ, నాయకులు ఎం. శ్రీను, ఎస్. శ్రీను, జనసేన నాయకుడు సత్తిబాబు పాల్గొన్నారు. నగరంలో జరిగే యోగా దినోత్సవంలో అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని మాజీ ఎంపీపీ కాళ్ల నగేశ్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన మద్ది, తునిపొలం, విజయరాంపురం, గ్రామాల్లో యోగాంధ్రపై ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దాకమర్రి రఘు కళాశాలలో...

భీమునిపట్నం (రూరల్) : దాకమర్రి రఘు ఇంజనీరింగ్ కళాశాలలో యోగా వేడుకలు నిర్వహించారు. వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని ఆసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ శ్రీనివాస్, ఎన్‌ఎస్‌ఎస్ అధికారి టీఎస్ వెంకటరెడ్డి, ఎన్‌సీసీ అధికారి కృష్ణ కిశోర్ పాల్గొన్నారు.

తగరపువలస : జీవీఎంసీ రెండో వార్డు నుంచి మహిళలు అత్యధికంగా యోగాంధ్రకు తరలిరావాలని వార్డు కార్పొరేటర్ జి. చిన్నికుమారి లక్ష్మి పిలుపునిచ్చారు. పాత ఈసేవా కేంద్రంలో యోగాంధ్ర నిర్వహణపై జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. శనివారం ఉదయం 3 గంటలకు వార్డుకు కేటాయించిన బస్సులు చేరుకుంటాయని, రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారంతా బస్సుల వద్దకు చేరుకోవాలని కోరారు. జడ్సీ అయ్యప్పనాయుడు మాట్లాడుతూ ప్రజలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సాంకేతిక కళాశాలలో...

కొమ్మాది : యోగాంధ్ర నిర్వహణ కోసం ఆరో వార్డు సాంకేతిక ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా వీరాంజనేయులు గురువారం పరిశీలించారు. ఆయనతో పాటు జోన్ -2 జడ్సీ కనక మహా లక్ష్మి ఉన్నారు.

యోగాపై చిత్రలేఖనం పోటీలు

ఆనందపురం : గుడిలోవ విజ్ఞాన విహార ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు యోగాపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. సరస్వతీ విద్యా విహార, విజ్ఞాన విహార పాఠశాలల నుంచి ఎంపిక చేసిన వంద మంది విద్యార్థులకు ఈ పోటీ నిర్వహించారు. తర్లువాడ హైస్కూల్లో హెచ్‌ఎం పి.జ్యోతి, పిడి పొన్నాడ మాధవరావు ఆధ్వర్యంలో విద్యార్థులు ఆసనాలు వేశారు.

ఎండాడలో...

ఎండాడ : గీతం వర్సిటీ క్రికెట్ మైదానంలో జరిగే ఏర్పాట్లను సమగ్ర శిక్షాభియాన్ రాష్ట్ర సంచాలకుడు, యోగాంధ్ర నోడల్ అధికారి బి. శ్రీనివాసరావు పరిశీలించారు. పాఠశాల విద్యా శాఖకు సంబంధించి గీతం వర్సిటీ క్రికెట్ మైదానం కేటాయించారని, విద్యా శాఖ నుంచి పది వేల మంది కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకుడు డాక్టర్ కేవీ శ్రీనివాసులురెడ్డి, డీఈవో ఎస్. ప్రేమ్‌కుమార్, సమగ్ర శిక్షాభియాన్ జిల్లా అదనపు ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ బి. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



యోగాంధ్ర ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా ఉన్నతాధికారులు



ఆనందపురంలోని తర్లువాడ పాఠశాలలో యోగా సింబల్ ఆకృతిలో విద్యార్థులు



యోగాసనాలు వేస్తున్న విదేశీ విద్యార్థులు

ఏయూలో విదేశీ విద్యార్థుల యోగా సాధన

విశాఖపట్నం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ హాస్టల్ విద్యార్థులు గురువారం సాయంత్రం యోగా ప్రాక్టీస్ చేశారు. ఈ నెల 21న అంతర్జాతీయ యోగా వేడుకల్లో పాల్గొనేందుకు సిద్ధమవుతున్న 30 మంది విదేశీ విద్యార్థులు ఆసనాలను సాధన చేశారు. వీరికి జపాన్ కు చెందిన ట్రైనర్ సోకో టాక్యూచీ శిక్షణ ఇచ్చారు.

రోడ్డుపై మురుగుతో అవస్థలు

మధురవాడ, జూన్ 19 (ఆంధ్రజ్యోతి) : కారుషెడ్ కూడలి నుంచి శిల్పారామం వరకు ఇటీవల ఫుట్‌పాత్‌లపై ఉన్న పలకలు తొలగించి కాలువల్లో పూడికలు తీశారు. తీసిన పూడికలను రోడ్డుపై వేసి తొలగించకపోవడంతో ఆ ప్రాంతమంతా విపరీతమైన దుర్వాసన వస్తోంది. దీంతో అటువైపుగా రాకపోకలు చేసే పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. శనివారం జరిగే యోగా దినోత్సవానికి ప్రముఖులు, యోగాసనాలు వేసేవారు, 5,6,7 వార్డుల ప్రజలు సాంకేతిక ఇంజనీరింగ్ కళాశాల మైదానానికి ఇదే మార్గం మీదుగానే వెళ్లాల్సి ఉంది. అధికారులు తక్షణమే స్పందించి రోడ్డుపై ఉన్న పూడికలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.



రోడ్డుపై పేరుకుపోయిన మురుగు

గిన్నిస్ రికార్డుపై గురి

... 3వ పేజీ తరువాయి

వేయిమందినే అనుమతిస్తారు. వీటిలో తర్ఫీదు పొందినవారు మాత్రమే యోగాసనాలు వేస్తారు. ఆ తరువాత వుడా పార్క్ నుంచి భీమిలి వరకూ మిగిలిన కంపార్టుమెంట్లను రెండు సైజుల్లో తయారు చేశారు. ఒక దాంట్లో 672 మంది, మరో దాంట్లో 1,350 మంది పడతారు. ఎవరు ఏ కంపార్టుమెంట్‌లోకి వెళ్లాలనేది వార్డు, గ్రామ సచివాలయాలతో మ్యాపింగ్ చేశారు. సచివాలయాల సిబ్బందికి వారిని తీసుకువెళ్లే బాధ్యత అప్పగించారు.

ప్రతిచోట 30 మంది సేవకులు

ప్రతి కంపార్టుమెంట్‌కు గెజిటెడ్ అధికారిని ఇన్‌చార్జిగా వేశారు. ఒక యోగా ఇన్‌స్ట్రక్టర్, ముగ్గురు యోగా డిమాన్‌స్ట్రేటర్లు, పది మంది వలంటీర్లు, తాగునీటి సరఫరాకు ఒక ఇన్‌చార్జి, ఆహారం సరఫరాకు ఒకరు, పర్యవేక్షణకు ఇద్దరు సూపర్‌వైజర్లు, శానిటేషన్‌కు నలుగురు, రెండు టాయిలెట్లకు ఒకరు చొప్పున క్లీనర్, ఒక ఏఎన్ఎం, ఒక ఆశ వర్కర్, నలుగురు కలాసీలను కేటాయించారు. వీరంతా ఆ కంపార్టుమెంట్‌లో ఆసనాలు వేసే వారికి సేవలు అందిస్తారు.

బస్సుల సంఖ్య పెంపు

... 3వ పేజీ తరువాయి

100 ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించామన్నారు. ప్రస్తుతం విశాఖలో 750 బస్సులు ఉన్నాయని, మరిన్ని పెంచుతామన్నారు. కార్యక్రమంలో విజయనగరం జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేఎస్ బ్రహ్మానందరెడ్డి, విశాఖపట్నం రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు, డిప్యూటీ చీఫ్ పర్సనల్ మేనేజర్ ఎం. సుధాబిందు, ద్వారకా బస్ స్టేషన్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ పీబీఎంకె రాజు, పర్సనల్ ఆఫీసర్ జె.తిరుపతి, విజిలెన్స్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

5 లక్షల మంది సమీకరణ

... 3వ పేజీ తరువాయి

3.32 లక్షలు వచ్చాయి. అలాగే ఆసనాలు వేసేవారికి 5,06,053 మ్యాట్లు సిద్ధం చేశారు. కార్యక్రమం పూర్తయిన తరువాత ఎవరి మ్యాట్ వారు ఇంటికి తీసుకువెళ్లిపోవచ్చు. కార్యక్రమం తిలకించడానికి 335 ఎల్‌ఈడీ స్ర్కీన్లు పెట్టారు. అలాగే సమాచారం కోసం 326 వైఫై సెంటర్లు నెలకొల్పారు. 3.5 లక్షల మందితో యోగాసనాలు వేయించానికి 5,451 మంది మాస్టర్ ట్రైనర్లు, 1,44,310 మందికి శిక్షణ ఇచ్చారు. వీరంతా కలిసి కార్యక్రమాన్ని ముందుకు నడిపిస్తారు.

అర్చకుడు అదృశ్యంపై ఫిర్యాదు

భీమునిపట్నం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని భ్రమరాంబికా సహిత చోడేశ్వర స్వామి ఆలయం అర్చకుడు ఏడిద గణేశ్ సుబ్రహ్మణ్యశర్మ (49) కొద్ది రోజులుగా కనిపించడం లేదని అతని భార్య మాధురి పోలీసులకు ఫిర్యాదు చేశారు.వాస్తవానికి ఆమె ఈనెల 13న ఫిర్యాదు చేయగా పోలీసులు ఇప్పటివరకూ ఆవిషయాన్ని వెల్లడించలేదు. పట్టణంలోని మెయిన్ రోడ్‌లో శివాలయానికి సమీపంలో అద్దె ఇంట్లో సుబ్రహ్మణ్యశర్మ కుటుంబ సభ్యులతో కలిసి ఉంటున్నారు. గత నెల 24న తిరుపతి వెళ్లారు. మరుసటిరోజు తిరుపతి చేరినట్టు ఫోన్ చేసి తెలియపరిచారు. 26న ఉదయం 7 గంటలకు స్వామివారి దర్శనం జరిగిందని ఆయన చెప్పినట్టు మాధురి ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ తరువాత నుంచి ఫోన్ స్విచ్ఛాఫ్ రావడంతో నాలుగైదు రోజులు గడిచినా జాడ తెలియకపోవడంతో కుటుంబ సభ్యులు తిరుపతి వెళ్లారు. అక్కడ కూడా ఆచూకీ తెలియకపోవడంతో తిరుపతి ఈస్ట్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అక్కడి నుంచి భీమిలి వచ్చి ఈనెల 13న స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పుడే మిస్సింగ్ కేసు నమోదు చేశారు. సీఐ తిరుమలరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు. కాగా అర్చకుడి అదృశ్యం పట్టణంలో చాలారోజులుగా చర్చనీయాంశంగా మారింది. ఈనెల 13న పోలీసులకు ఫిర్యాదు అందగా, ఇన్నాళ్లూ ఎందుకు గోప్యత పాటించారో తెలియడం లేదు. పోలీసుల తీరుపై పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు.

అప్పన్నకు వైభవంగా స్వర్ణ పుష్పార్చన



సింహాచలం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): వరాహలక్ష్మీనృసింహస్వామికి ఆర్జిత సేవల్లో భాగంగా గురువారం స్వర్ణ పుష్పార్చన జరిపారు. వేకువజామున సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు పూర్తిచేశారు. ఉత్సవమూర్తి గోవింద రాజస్వామి, ఉభయదేవేరులను శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక వేదికపై అధిష్టింపజేశారు. ఆలయ పద్మనిధి నుంచి సిరి సంపెంగలను తీసి భక్తులతో స్పృశింపజేసి బేడా మండప చేశారు. భక్తుల గోత్రనామాలతో సంకల్పించి విశ్వక్సేనారాదన, పుణ్యాహవచనములు చేసి షోడశోపచారాలు సమర్పించారు. అనంతరం నృసింహ అష్టోత్తర శతనామావళి పఠిస్తూ అన్ని నామాలకు స్వర్ణ పుష్పాలతో పూజలు జరిపారు. తరువాత అదే వేదికపై నిత్య కల్యాణం నిర్వహించారు.

రైతులకు వరి విత్తనాలు పంపిణీ

పద్మనాభం/రూరల్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి) : రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని టీడీపీ నాయకుడు మహంతి అప్పలరమణ (శ్రీను) అన్నారు. గురువారం ఆయన పాండ్రంగి రైతు సేవా కేంద్రంలో రైతులకు వరి విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం ఏఏవో జి. రమాదేవి, టీడీపీ నాయకులు బర్నాల శ్రీనివాసరావు, బొబ్బిలి సంతు పి. వెంకటరావు పాల్గొన్నారు.

నేడు ఆలయ వార్షికోత్సవం

మధురవాడ, జూన్ 19 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ ఏడో వార్డులోని మానం ఆంజనేయనగర్‌లో ఉన్న లలిత త్రిపుర సుందరీదేవి సమేత మహాకామేశ్వరస్వామి ఆలయ ఆరో వార్షికోత్సవం శుక్రవారం జరగనున్నట్టు ఆలయ ధర్మకర్త బొడ్డేపల్లి సురేశ్ తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా ఉదయం 4 గంటల నుంచి స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్టు చెప్పారు.

విద్యార్థి కిట్లు పంపిణీ

కొమ్మాది, జూన్ 19 (ఆంధ్రజ్యోతి) : పీఎంపాలెంలోని లక్ష్మీవానిపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి శ్రీనివాస్ గురువారం విద్యార్థి కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ యువ నాయకుడు గరే గురునాథ్, రెడ్డి సత్యనారాయణ, సర్వదేవుళ్ల, వర్మ, బాబ్జి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

భీమునిపట్నం : సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కిట్లు విద్యార్థుల చదువుకు ఎంతో దోహదపడతాయని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. గురువారం ఆయన పట్టణంలోని ఫిషర్ మెన్ కాలనీ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మద్దిల శ్రీను, టీడీపీ నాయకులు నాగరాజు, సంజీవకుమార్, సత్యారావు, పైడిపల్లి నర్సింగరావు, పోలిరాజు పాల్గొన్నారు.

'తల్లికి వందనం' జాబితాను సరిచేస్తున్నాం

పద్మనాభం రూరల్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలో అర్హులై ఉండి తల్లికి వందనం పథకం వర్తించని వారి జాబితాను సరి చేస్తున్నామని ఎంఈఓ పి. రమణ తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సాంకేతిక కారణాల వల్ల కొందరు అర్హుల జాబితాలో తప్పులు దొర్లాయన్నారు. ఈ కారణంగానే తల్లుల ఖాతాల్లో నగదు జమ కాలేదన్నారు. జాబితాను సరి చేసి ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు. ఈనెల 26న అర్హులందరికీ డబ్బులు జమవుతాయని చెప్పారు.

అన్నదాత సుఖీభవ'పై ఆందోళన వద్దు

పద్మనాభం రూరల్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రైతులు అన్నదాత సుఖీభవ పథకం గురించి ఆందోళన చెందాల్సిన పని లేదని ఏఓ చలం తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అర్హులైన వారి ఈకేవైసీ పూర్తి చేశామని, ఎవరూ రైతు సేవా కేంద్రాలకు రావద్దని సూచించారు. ఈనెల 21న రైతుల బ్యాంకు ఖాతల్లో నగదు జమ కానున్నట్టు చెప్పారు.

కుట్టు శిక్షణ తరగతులు ప్రారంభం

భీమునిపట్నం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి) : నిరుపేద మహిళలు ఉచిత కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామచంద్రమూర్తి కోరారు. గురువారం ఆయన చిన్నబజారులో వున్న ఆ సంస్థ కార్యాలయంలో కుట్టు శిక్షణ 11వ బ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటివరకూ 500 మంది మహిళలు శిక్షణ పొంది ఆర్థికంగా ఆసరా పొందారని చెప్పారు. ఆసక్తి గల వారు 9643222666 సెల్ నంబరును సంప్రతించాలని సూచించారు. కార్యక్రమంలో శిక్షణ కేంద్రం ఇన్‌చార్జి పావని, ట్రైనింగ్ మాస్టర్ సుభాని, రత్న పాల్గొన్నారు.

తగరపువలసలో 'వికసిత్ భారత్'

తగరపువలస, జూన్ 19 (ఆంధ్రజ్యోతి) : వికసిత్ భారత్ విధానానికి అందరూ కట్టుబడి ఉండాలని రాజ్యసభ మాజీ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం తగరపువలస కల్యాణ మండపంలో జరిగిన బీజేపీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కుల, మత, భాష, లింగ బేధాలను అధిగమించి, ప్రతిఒక్కరూ జాతీయ సమైఖ్యతకు పాటుపడాలని చెప్పారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు డి. పరశురాంరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ మాధవ్, రాష్ట్ర యువమోర్చా ఉపాధ్యక్షుడు వంశీమాధవ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చక్రవర్తి, జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

యోగాంధ్రకు 65 వేల మంది

- తూర్పు నుంచి తరలించేందుకు ఏర్పాట్లు
- 16 వార్డుల్లోని 108 సచివాలయాల పరిధిలో జన సమీకరణ
- విక్టరీ సీ నుంచి జోడుగుళ్ల పాలెం వరకు 38 కంపార్ట్‌మెంట్లు
- 409 బస్సులు, 3285 ఇతర వాహనాలతో తరలింపు


ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న పోలీస్ అధికారులు

మద్దిలపాలెం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం పటిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్రలో భాగస్వామ్యులు కావడానికి తూర్పు నియోజకవర్గం ప్రజలు సిద్ధమవుతున్నారు. శనివారం ఉదయం అంతర్జాతీయ యోగా దినోత్సవానికి తరలి వెళ్లేందుకు వేలాది మంది ప్రజలు ఉవ్విళ్లూరుతున్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి ఇప్పటికే అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది.

స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు సారథ్యంలో ఏ వార్డు నుంచి ఎంతమందిని తరలించాలనేదే నిర్ణయించారు. తొలుత తూర్పు నుంచి 32,337 మందిని యోగాంధ్రలో పాల్గొనడానికి తరలించాలనుకున్నా ఆ టార్గెట్‌ను డబుల్ చేసి 64,674మందిని సమీకరించేందుకు చర్యలు తీసుకున్నారు. వార్డుల వారీగా ఎంత మందిని సమీకరించాలనేది తెలుగుదేశం పార్టీ వార్డు నాయకులకు వివరించి సచివాలయాల ఉద్యోగులు, ఆర్పీలతో సమన్వయం చేసుకుని జనాలను యోగాంధ్రకు తీసుకువచ్చే బాధ్యతలు అప్పగించారు.

అంతేకాకుండా యోగా దినోత్సవంలో పాల్గొనే వారికి యోగా ఆసనాలపై ట్రైనర్లతో శిక్షణ ఇప్పించారు.

3694 వాహనాలు ఏర్పాటు..

అంతర్జాతీయ యోగా దినోత్సవానికి వచ్చే ప్రజల కోసం తూర్పు నియోజకవర్గం నుంచి 3694 వాహనాలను ఏర్పాటు చేశారు. 409 బస్సులు, 3285 ఆటో, టాటా ఏస్‌ల వాహనాలను వార్డుల వారీగా కేటాయించారు. 108 సచివాలయాల పరిధిలోని జనాలను ఆయా వాహనాల్లో కంపార్టమెంట్లకు తరలిస్తారు.

తూర్పు నియోజకవర్గం నుంచి వచ్చే జనాలకు బీచ్ రోడ్డులోని విక్టరీ సీ నుంచి జోడుగుళ్లపాలెం వరకు 38 కంపార్టుమెంట్లు సిద్ధం చేశారు. వార్డుల ప్రకారం 9వ వార్డు సి-28, సి-34, 10వ వార్డు సి-31, సి-32, సి-33, 11వ వార్డు సి-26, సి.-27, 12వ వార్డు సి-29, సి-30, 13వ వార్డు ఎ-17, సి-35, 15వ వార్డు ఎ-11, ఎ-12, 16వ వార్డు ఎ-13, ఎ-14, ఎ-16, 17వ వార్డు సి-16, సి-17, 18వ వార్డు ఎ-9, ఎ-10, 19వ వార్డు సి-18, సి-19; 20వ వార్డు సి-17, 21వ వార్డు సి-8, 22వ వార్డు సి-19, సి-20, సి-21; 23వ వార్డు ఎ-15, ఎ-16, ఎ-17; 28వ వార్డుకు ఎ-1, ఎ-ఎ2, ఎ-3 కంపార్టుమెంట్లను కేటాయించారు. ఆయా గ్యాలరీల్లో తూర్పు నుంచి వచ్చిన జనాలతో ట్రైనర్లు ఆసనాలు వేయిస్తారు. వేకువజాము 4 గంటలకు పికప్ చేసుకుంటారు. తూర్పు నియోజకవర్గంలో సచివాలయాల వారీగా జనాలను తరలిస్తున్నారు. ఇందుకోసం ప్రతీ సచివాలయానికి జనాలను తీసుకెళ్లి, తిరిగి తెచ్చేందుకు పికప్, డ్రాపింగ్ పాయింట్లను ఇచ్చారు. శనివారం వేకువజాము 4గంటలకు పికప్ పాయింట్ నుంచి జనాలను తీసుకుని వాహనాలు కంపార్టమెంట్లకు వెళ్తాయి, ఉదయం 5గంటలలోపే కంపార్టమెంట్ లోపలకు చేరుకోవాలి. కంపార్ట్‌మెంట్ల వద్దే యోగా మ్యాట్, టీషర్ట్ పంపిణీ చేస్తారు. వీటితో పాటు వాటర్ బాటిళ్లు, స్నాక్స్ కూడా అందిస్తారు.

ముందుగా జనాన్ని తరలించిన సచివాలయ సిబ్బందికి రూ.ఐదు లక్షల నజరానా

- యోగా డే తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి


అవగాహన ర్యాలీలో పాల్గొన్న కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

ఆరిలోవ : గ్రేటర్ విశాఖ 12వవార్డులో గల గురువారం ఉదయం పెదగదిలి శివాలయం వద్ద నిర్వహించిన యోగా అవగాహన ర్యాలీని యోగా డే తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాను జీవితంలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. యోగా డే రోజు ముం దుగా ఉదయం ఐదు గంటలలోపు కంపార్టుమెంట్ నింపిన తూర్పు నియోజకవర్గ పరిధిలోని సచివాలయం సిబ్బంది, ఆర్పీలకు మొద టి బహుమతిగా రూ.మూడు లక్షలు, ద్వితీయ, తృతీయ బహుమతిగా చెరో రూ.లక్ష చొప్పున తాను సొంతంగా అందించనున్నట్టు ప్రకటించారు.

పకడ్బందీగా యోగాంధ్ర ఏర్పాట్లు

- జీవీఎంసీ అధికారులకు రాష్ట్ర మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్‌కుమార్ ఆదేశం


ఏర్పాట్లను పరిశీలించి, అధికారులను సూచలిస్తున్న సురేష్‌కుమార్

వెంకోజీపాలెం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి) : విశాఖ వేదికగా యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా జూన్ 21న విశాఖ బీచ్ ప్రాంతాల్లో నిర్వహించనున్న 11వ అంతర్జాతీయ దినోత్సవ ఏర్పాట్లలో ప్రజలకు యోగా ఔత్సాహికులకు వసతులు, మౌలిక సదుపాయాల కల్పనలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని జీవీఎంసీ అధికారులను రాష్ట్ర మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్‌కుమార్ ఆదేశించారు. గురువారం ఆయన కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ పి.సంపత్‌కుమార్, జీవీఎంసీ అధికారులతో కలిసి ఆర్కే బీచ్ కాళీమాత గుడి వద్ద యోగా ప్రధాన వేదిక, పార్కు హోటల్, తేన్నేటి పార్కు, సీతకొండ, ఏవన్ గ్రాండ్, తిమ్మాపురం తదితర ప్రాంతాల్లో ఏర్పాట్లను పరిశీలించారు. తాగునీరు, పబ్లిక్ టాయ్‌లెట్లు, పారిశుధ్య పనులు, లైటింగ్ నిర్వహణను పరిశీలించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పారిశుధ్య పనులు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. యోగా కార్యక్రమానికి లక్షలాదిమంది ప్రజలు వస్తున్నందున నగరంలో పలుచోట్ల తాత్కాలికంగా నిర్మిస్తున్న మరుగుదొడ్లను పరిశీలించి పనులు ఎంతవరకు పూర్తయ్యాయో అని జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆరా తీశారు. మరుగుదొడ్లలో నిరంతరం సమృద్ధిగా నీరు ఉండేలా చూడాలని ఆదేశించారు. యోగ కంపార్ట్‌మెంట్ల వద్ద తాగునీరు, మురుగుదొడ్లు ఏర్పాటు చేసి వాటిలో నిరంతరం నీరు ఉండేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. ప్రజలందరూ ఆయా పాయింట్లకు వద్దకు రాత్రి వస్తున్నందున లైటింగ్, మరుగుదొడ్లు, తాగునీరు పారిశుధ్యంలో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ప్రతి ప్రాంతంలో అధిక సంఖ్యలో పారిశుధ్య కార్మికులను, అధికంగా అవసరం మేరకు మరుగుదొడ్లను ఏర్పాటు చేసి నిత్యం పారిశుధ్యంపై దృష్టి సారించి ఎప్పటికప్పుడు వ్యర్థాల లేకుండా రోడ్లను, పరిసరాలను పరిశుభ్రపరచాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్‌కుమార్, పర్యవేక్షక ఇంజనీర్లు కృ ష్ణారావు, కేవీఎన్ రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల యోగాభ్యాసం


ఆరిలోవ : యోగాసనాలు సాధన చేస్తున్న తోటగరువు జడ్పీహెచ్ స్కూలు విద్యార్థులు

ఆరిలోవ, జూన్ 19 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 21న బీచ్ రోడ్డులో నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగాడేకు ఆరిలోవ ప్రాంతంలో గల పలు పాఠశాలల విద్యార్థులకు యోగా శిక్షణ ఇస్తున్నట్లు శ్రీకృష్ణాపురం అంబేద్కర్ గురుకులం వీడీ సాగర్ తెలిపారు. ఈ పాఠశాల నుంచి సుమారు 150 మంది విద్యార్థులు యోగాలా డేలో పాల్గొంటున్నట్టు ఆయన తెలిపారు. ఈ విద్యార్థులకు కొన్ని రోజులుగా శిక్షణ ఇస్తున్నట్టు చెప్పారు. ఈ నెల 21న వేకువ జామున మూడు గంటలకు ఆరు బస్సుల్లో ఇక్కడ నుంచి గీతం కళాశాల క్రీడామైదానానికి చేరుకుంటామని తెలిపారు. వీరితో పాటు 8 మంది ఉపాధ్యాయులు ఉంటారని చెప్పారు.

అదేవిధంగా తోటగరువులో గల జిల్లా పరిషత్తు హైస్కూలు విద్యార్థులకు గత కొన్ని రోజుల నుంచి ప్రతీ రోజు యోగా శిక్షణ ఇస్తున్నట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దుర్గాభవానీ తెలిపారు. తమ స్కూలు నుంచి 200 మంది విద్యార్థులను సన్నద్ధం చేశామని చెప్పారు. వీరికి ఆరుగురు ఉపాధ్యాయులు వెంట ఉండి యోగా డేకు తీసుకెళతారని తెలిపారు. శనివారం వేకువ జామున 4 గంటలకు విద్యార్థులను గీతం కళాశాల క్రికెట్ మైదానానికి తీసుకువెళ్లనున్నట్టు హెచ్‌ఎం తెలిపారు.

సత్యసాయి విద్యావిహార్ ఆధ్వర్యంలో..

ఎంవీపీ కాలనీ, జూన్ 19 (ఆంధ్రజ్యోతి) : యోగాంధ్ర కోసం ఎంవీపీ కాలనీలోని సత్యసాయి విద్యా విహార్ ఏడో తరగతి నుంచి పదో తరగతి వరకూ గల విద్యార్థులు గురువారం ప్రత్యేక యోగాసనాలు అభ్యసిస్తున్నారు.

యోగా దినోత్సవాన్ని ఒక మహోత్సవంగా మార్చడానికి తమ వంతు ప్రయత్నం చేస్తున్నట్టు యాజమాన్యం పేర్కొంది.


ఎంవీపీ కాలనీ : యోగాసనాలు వేస్తున్న సత్యసాయి విహార్ విద్యార్థులు

యోగా డే నిర్వహణ మన అదృష్టం : ఎమ్మెల్యే వెలగపూడి



కరపత్రాలను పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

ఆరిలోవ, జూన్ 19 (ఆంధ్రజ్యోతి) : అంతర్జాతీయ యోగా దినోత్సవం నగరంలో నిర్వహించే అవకాశం దక్కడం మన అదృష్టమని తూర్పు నియోజకర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు పేర్కొన్నారు. గురువారం ఉదయం 12 వార్డులో గల పెదగదిలి శివాలయం వద్ద నిర్వహించిన యోగా అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యోగాభ్యాసంతో మానసిక, శారీరక ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. ముఖ్యంగా మానసిక ప్రశాంతతకు యోగా చక్కని సాధనమన్నారు. ప్రతి ఇంట్లోని సభ్యులంతా యోగా డేలో తప్పక పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్-2 కనకమహాలక్ష్మి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు, 12వ వార్డు అధ్యక్షుడు గాడి సత్యం, విశాఖ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి ఒమ్మి పోలారావు, పార్లమెంటరీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుడుమూరు గోవింద్, గోపి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే.. 10వ వార్డులో నిర్వహించిన ర్యాలీలో సైతం పాల్గొన్నారు. కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి, టీడీపీ వార్డు అధ్యక్షుడు గాడు అప్పలనాయుడు, స్థానిక నాయకుడు మద్దిల రాజేశ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే 13వ వార్డులో కార్పొరేటర్ కెల్ల సునీత ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ నుంచి అవగాహన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో టీడీపీ వార్డు అధ్యక్షుడు పాత్రకుండ ధర్మారావు, వార్డు కార్యదర్శి సురేష్, మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, అధిక సంఖ్యలో వార్డు నాయకులు పాల్గొన్నారు. ఆరిలోవ అన్నివార్డులలో యోగా సందడి నెలకొంది.

కొండవాలు ప్రాంతాల్లో అవగాహన

వెంకోజీపాలెం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి) : నగరంలో ఈ నెల 21న నిర్వహించే ప్రపంచ యోగా దినోత్సవంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని 15వ వార్డు టీడీపీ అధ్యక్షులు బుగత సత్యనారాయణ కోరారు. ఈ మేరకు యోగాంధ్రకు సంబంధించిన కరపత్రాలనుగురువారం సాయంత్రం కొండవాలు ప్రాంతంలో ఇంటింటికీ టీడీపీ నాయకులు పంపిణీ చేశారు. అనంతరం ఇక్కడి సామాజిక భవనంలో యోగాపై శిక్షణ పొందారు. కార్యక్రమంలో గవర కార్పొరేషన్ డైరెక్టర్ మళ్ల రవికుమార్, కె.మహేష్, కర్రి గౌరీ, వరలక్ష్మి పాల్గొన్నారు.





సినిమా గైడ్

- **కుబేర** : మెలోడి, సంగం, శ్రీరామా, లీలామహల్, కామేశ్వరి, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ), నటరాజ్ (పెందుర్తి).
- **8 వసంతాలు** : శ్రీ వెంకటేశ్వర, శ్రీకన్య, లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), కన్య హెవెన్ (గాజువాక).
- **సితారే జమీన్ పర్** : జగదాంబ
- **డ్రాగన్ 3డి / భైరవం** : శారద
- **28 ఇయర్స్ లేటర్ / డ్రాగన్** : రమాదేవి
- **థగ్ లైఫ్** : మౌర్య (గోపాలపట్నం), లిఖిత (శ్రీహరిపురం), సీతారామయ్య (పరవాడ),
- **సింగిల్** : సప్తగిరి (తగరపువలస)
- **శుభం**: కిన్నెర, గణేష్ (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 23, టమాటా 22, వంకాయలు (తెలుపు) 38, వంకాయలు (నలుపు) 30, బెండకాయలు 24, పచ్చిమిర్చి 46, కాకరకాయలు 40, బీరకాయలు 32, ఆనపకాయ 16, కాలీఫ్లవర్ 36, క్యాబేజి 20, క్యారెట్ 40 దొండకాయలు 18, బంగాళ దుంపలు 19, అరటికాయ (పె)10, మునక్కాడలు (కిలో) 80, అల్లం (పాతది)52, బరబాటి 36, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 70,బద్దచిక్కుడు 50, దోస కాయలు 16, వె ల్లుల్లి (పెద్దవి) 90, కొబ్బరికాయ (పెద్దది) 24, బీన్స్ (పెన్సిల్) 56, కీరదోస 30, కాప్సికమ్ 70, పొట్లకాయ (పెద్దది) 40, చేమదుంపలు 36, చిలగడదుంపలు 30, కంద 56, దేముడు చిక్కుడు 56, గోరు చిక్కుడు 38, కూర పెండలం 26, బ్రకోలి 45, పనసపొట్టు 160, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్ద కట్ట) 20, పుదీన (కట్ట) 4, చుక్కకూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 20, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం 18, మామిడి అల్లం 56, బొప్పాయి 30, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)	
విశాఖపట్నం	565
విజయనగరం	569
శ్రీకాకుళం	569

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	83
లైవ్ ధర	103
విత్ స్కిన్	176
స్కిన్‌లెస్	186

పల్లా సింహాచలం సేవలు నిరుపమానం

- రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి


పల్లా సింహాచలంకు నివాళులర్పిస్తున్న రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి, జిల్లా యాదవ సంఘం నేతలు

సిరిపురం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి) : స్వర్గీయ పల్లా సింహాచలం వ్యక్తి కాదని ఉద్యమమని, ఆయన సేవలు నిరుపమానం అని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. గురువారం సాయంత్రం జీవీఎంసీ ఎదురుగా రాయల్‌పోర్టు హోటల్‌లో విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అక్కరమాని వెంకట్రావు ఆధ్వర్యంలో విశాఖ జిల్లా యాదవ సంఘం గౌరవ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి మాట్లాడుతూ శ్రామికుల హక్కులు, సామాజిక న్యాయం, యాదవుల అభివృద్ధి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానాయకుడు సింహాచలం అని కొనియాడారు. కార్యక్రమంలో విశాఖ మాజీ మేయర్ రాజాని రమణి, సీతంరాజు సుధాకర్, బొట్టా వెంకటరమణ, పల్లా సింహాచలం మనవడు పల్లా కార్తీక్‌యాదవ్, జిల్లా యాదవ సంఘం గౌరవాధ్యక్షుడు భరిణికానకాన రామారావు, తొటగరువు అధ్యక్షులు ఒమ్మి చిన్నారావు, కార్పొరేటర్లు లోడగల అప్పారావు, ఉరుకుటి నారాయణ, యాదవ సంక్షేమ సంఘం నాయకులు గొంప గోవింద్, నక్క కనకరాజు, పెందుర్తి నాయకులు ఐతి సింహాచలం, మన్యాల శ్రీను, గుమ్మడి నరసింగరావు, ఎడ్లసుమన్, అకరంబోయిన రాంబాబు, భాగ్యానంద్, బాబ్జీ, ఎల్లాజీరావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

యోగా సాధనలో మహిళలు


మహిళలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

పెదవాల్తేరు, జూన్ 19 (ఆంధ్రజ్యోతి) : అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 21న ఆర్కే బీచ్‌లో నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనే సుమారు 900 మంది మహిళలకు శుక్రవారం లాసన్స్ బే కాలనీ పార్కులో యోగాలో శిక్షణ, అవగాహన నిర్వహించారు. నియోజక వర్గంలో సచివాలయం సిబ్బంది, ఆర్పీలు, డ్వాక్రా, మహిళ సంఘాలకుచెందిన మహిళలకు యోగ టీచర్ ఆధ్వర్యంలో యోగాలో మెళకువలు నేర్పించారు. కార్యక్రమంలో తెడ్డు రాజు, ఎం.బాపిరాజు, పోతన్న రెడ్డి, అప్పారావు పాల్గొన్నారు.

డీసీసీబీకి రూ.1.96 కోట్ల లాభం

- పర్సన్ ఇన్‌చార్జి కోన తాతారావు


మాట్లాడుతున్న కోన తాతారావు

విశాఖపట్నం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి) : గడచిన ఆర్థిక సంవత్సరానికి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు రూ.1.96 కోట్ల నికర లాభం ఆర్జించినట్టు పర్సన్ ఇన్‌చార్జి కోన తాతారావు తెలిపారు. బ్యాంకు ప్రధాన కార్యాలయంలో జరిగిన 62వ మహా జనసభలో ఆయన మాట్లాడుతూ బ్యాంకు అధికారులు, సిబ్బందికి ప్రోత్సాహకంగా పది రోజుల వేతనం మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. ఇంకా పలు అంశాలతో రూపొందించిన అజెండాపై సమావేశంలో చర్చించి ఆమోదం తెలిపారు. డీసీఎంఎస్ పర్సన్ ఇన్‌చార్జి కోట్ని బాలాజీ, ప్రాథమిక సహకార సంఘాల పర్సన్ ఇన్‌చార్జులు, నాబార్డు నుంచి డీడీఎం జి.సామంత్ కుమార్, ఆప్కాబ్ డీజీఎం/బ్యాంకు నోడల్ అధికారి రాజీవ్‌బాబు పాల్గొన్నారు.

యోగా డే సిబ్బందికి వసతి


సీఎంఆర్ ఫంక్షన్ హాలులో పోలీసుల కోసం వంటా వార్పు


సామాజిక హాలు వద్ద తాత్కాలిక ఆస్పత్రి

ఎంవీపీ కాలనీ, జూన్ 19 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగ దినోత్సవానికి అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తుండగా, మరో పక్క ప్రైవేటు సంస్థలు కూడా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు యోగాపై ప్రచారం నిర్వహిస్తున్నాయి. ఎంవీపీ కాలనీ అప్పుఘర్ వద్ద బీచ్ రోడ్డునుత ఒక వైపు యోగా చేసే వ్యక్తులు కూర్చునేందుకు మ్యాట్‌లు, డిజిటల్ స్క్రీన్ ఏర్పాటు చేశారు. సమీపంలోని సామాజిక భవనంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మినీ ఆస్పత్రి కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక్కడే కొన్ని మంచాలు కూడా ఉంచి, మందులు, ప్రాథమిక చికిత్స కోసం వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారు. టూరిజం శాఖ ఆధ్వర్యంలో యాత్రినివాస్ ఆవరణలో మహిళా పోలీసుల కోసం ప్రత్యేక టాయ్‌లెట్ బస్సును ఉంచారు.

వివిధ జిల్లాల నుంచి బందోబస్తు కోసం వచ్చిన పోలీసులకు వివిధ ప్రాంతాల్లో వసతి సౌకర్యం కల్పించారు. వారికి సమయానుకూలంగా ఆహారాన్ని అందిస్తున్నారు. వెంకోజీపాలెం సీఎంఆర్ ఫంక్షన్ హాలులో పోలీసుల కోసం వంటశాలను ఏర్పాటుచేసి, ఇక్కడి నుంచి ఆహారాన్ని అందిస్తున్నారు. ఆహారం, వసతి సౌకర్యంపై పోలీసులు ఇతర జిల్లాల నుంచి వచ్చిన పోలీసులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఇక్కడ చాలా బాగా ఏర్పాట్లు చేశారని ఎంవీపీ కాలనీలోని ఓ పోలీసు బృందం పేర్కొంది. ఇక ఎంవీపీ టాస్క్ ఫోర్స్ కూడలిలోని ఏఎస్ రాజా మైదానంలో వాహన పార్కింగ్‌కు తగిన విధంగా ఏర్పాట్లు చేశారు. దాదాపు ప్రతి రహదారిలోనూ పోలీసుల నిఘా కనిపిస్తోంది.

యోగాంధ్రను జయప్రదం చేయాలి

దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

సీతంపేట/అక్కయ్యపాలెం జూన్ 19, (ఆంధ్రజ్యోతి): యోగాంధ్రరలో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్‌లో జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. 21న జరగబోయే యోగాంధ్ర కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోది, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఇతర మంత్రులు పాల్గొంటున్నారని అన్నారు. యోగాంధ్ర చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. అలాగే గురువారం నరసింహనగర్‌లో యువతతో యోగాంధ్ర విజయవంతం చేయాలని ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సమయం హేమంత్‌కుమార్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శనివారం నిర్వహించే కార్యక్రమం గిన్నిస్ రికార్డు సాధించడం ఖాయమని అన్నారు. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

యోగాంధ్ర ఏర్పాట్లు పరిశీలన

సీతమ్మధార: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న యోగాంధ్ర 2025 ఏర్పాట్లను విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు, వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, విజయనగరం జిల్లా బీజేపీ అధ్యక్షుడు రాజేష్ వర్మ బుధవారం పరిశీలించారు. విశాఖ ఆర్కే బీచ్ నుంచి విజయనగరం జిల్లా భోగాపురం వరకు 5 లక్షల మంది పాల్గొనేలా భారీ ఏర్పాట్లు చేస్తున్నట్టు ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా 2023లో సూరత్‌లో 1.53 లక్షల మందితో సృష్టించిన గిన్నిస్ రికార్డును అధిగమించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు వెల్లడించారు. యోగాంధ్ర 2025 కార్యక్రమం ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్య రాష్ట్రంగా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రజల జీవన శైలిలో యోగాను భాగం చేసేందుకు కార్యక్రమం ఒక వేదికగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో 326 కంపార్టుమెంట్లు, 6,300 మంది వలంటీర్లు, 3.5 లక్షల యోగా మ్యాట్లు, 5 లక్షల టీ షర్టులు పంపిణీకి సిద్ధం చేశామన్నారు. వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ విశాఖ తీరంలో ఈ భారీ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. విజయనగరం జిల్లా నుంచి 30 వేల మంది పాల్గొనేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు రాజేశ్ వర్మ వెల్లడించారు.



యోగాంధ్ర పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తదితరులు

విశాఖపట్నం: అంతర్జాతీయ యోగా దినోత్సవానికి వాల్తేరు డివిజన్ రైల్వే క్రికెట్ గ్రౌండ్‌లో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనేందుకు అధికారులు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా క్రికెట్ గ్రౌండ్‌ను పూర్తిగా శుభ్రం చేశారు. యోగా నిపుణులు సందేశాలిచ్చేందుకు గ్రౌండ్‌లో ప్రత్యేక వేదికను ఏర్పాటు చేశారు. యోగా పాల్గొనేవారికోసం ప్రత్యేకంగా మ్యాట్‌లు ఏర్పాటు చేస్తున్నారు. డీఆర్‌ఎం లలిత్ బొహ్రా పిలుపు మేరకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశాలున్నాయని రైల్వే వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. డివిజన్ వ్యాప్తంగా విశాఖ, దువ్వాడ, విజయనగరం, శ్రీకాకుళం, అరకు, రాయగడ, కోరాపుట్, జగదల్‌పూర్ రైల్వే స్టేషన్ల ఆవరణలలో నాలుగు రోజులుగా జరుగుతున్న యోగా సాధన సెషన్స్ గురువారం కూడా కొనసాగాయి. యోగా ట్రైనర్ల శిక్షణలో పలువురు ఉద్యోగులు ఆసనాలు సాధన చేస్తున్నారు.

యోగాంధ్రలో ముస్లింలు భారీ సంఖ్యలో పాల్గొనాలి

మహారాణిపేట : నగరంలో శనివారం జరిగే యోగా దినోత్సవానికి ఉత్తరాంధ్రలోని ముస్లింలంతా భారీ ఎత్తున తరలిరావాలని రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన నగరంలోని టీడీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. యోగా సాధన వల్ల శారీరక, మానసిక సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చునని చెప్పారు. ఈ సమావేశంలో ఆయనతో పాటు ముస్లిం మత పెద్దలు మహ్మద్ గౌస్, షేక్ కాలీషా, ఇలియాస్ ఆసిన్, రెహ్మతుల్లా, షేక్ రఫీ, చిన రెహమాన్, తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు ట్రాఫిక్ ఆంక్షలు

విశాఖపట్నం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): నగరంలో శనివారం అంతర్జాతీయ యోగా డే వేడుకలు నిర్వహిస్తున్న రెండు రోజుల పాటు (శుక్ర, శనివారాలు) ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్టు పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చీ ఒక ప్రకటనలో వెల్లడించారు. లక్షలాది మంది పాల్గొంటున్న కార్యక్రమం అయినందున ఎవరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు.

- బీచ్‌రోడ్డులో యోగా చేసేందుకు వచ్చే ప్రముఖులు తమ వాహనాలను ఏపీఐఐసీ మైదానంలో పార్కింగ్ చేసి, అక్కడి నుంచి కాలినడకన విశ్వప్రియ ఫంక్షన్ హాల్‌కు చేరుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ వర్షం పడినట్టయితే యోగా వేదిక ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌కు మారుతుంది. అటువంటి సందర్భంలో వీఐపీల వాహనాలు మద్దిలపాలెం ఆర్చ్‌లో నుంచి ప్రవేశించి భాస్కర హాస్టల్ వద్ద పార్క్ చేసుకోవాలి.
- శ్రీకాకుళం జిల్లా నుంచి వచ్చేవారు తమ వాహనాలతో తగరపువలస మీదుగా భీమిలి వైపు వెళ్లి..తమకు కేటాయించిన కంపార్టుమెంట్‌లకు చేరుకోవాల్సి ఉంటుంది.
- విజయనగరం నుంచి వచ్చేవారు బోయిపాలెం వద్ద ఎడమ వైపు తిరిగి బీచ్‌రోడ్డుకు చేరుకుని వారికి కేటాయించిన కంపార్టుమెంట్‌లకు చేరుకోవాల్సి ఉంటుంది.
- అనకాపల్లి, పెందుర్తి, వేపగుంట వైపుల నుంచి వచ్చేవారంతా తమ వాహనాల్లో అడవివరం, హనుమంతవాక, ఎండాడ, లా కాలేజీ రోడ్డు మీదుగా బీచ్‌రోడ్డుకు చేరుకుని వారికి కేటాయించిన కంపార్టుమెంట్‌లకు చేరుకోవల్సి ఉంటుంది.
- అల్లూరి జిల్లా నుంచి వచ్చేవారంతా బీఆర్‌టీఎస్ రోడ్డులో వేపగుంట, హనుమంతవాక మీదుగా ఎంవీపీ డబుల్ రోడ్డుకు చేరుకుని విశాఖ కంటి ఆస్పత్రి రోడ్డు ద్వారా లేదంటే విష్ణు హోండా జంక్షన్ మీదుగా మద్దిలపాలెం జంక్షన్‌కు చేరుకుని ఏయూ ఇంజనీరింగ్ మైదానంలో వాహనాలను పార్కింగ్ చేసి కేటాయించిన ప్రాంగణాలకు వెళ్లాల్సి ఉంటుంది.
- ఆర్కే బీచ్ నుంచి భీమిలి బీచ్ వరకూ యోగాలో పాల్గొనేందుకు వచ్చేవారంతా జాతీయ రహదారి మీదుగా ప్రయాణం చేసి ఎంవీపీ డబుల్ రోడ్డు, వెంకోజీపాలెం, విశాఖ వ్యాలీస్కూల్, ఎండాడ, లాకాలేజీరోడ్డు, మారికవలస, బోయపాలెం ప్రాంతాల్లో గల మార్గాల ద్వారా బీచ్‌రోడ్డుకు చేరుకుని తమకు కేటాయించిన పార్కింగ్ స్థలాల్లో వాహనాలను నిలిపి, కేటాయించిన కంపార్టుమెంట్లలోకి వెళ్లాల్సి ఉంటుంది.

వాహనాలు మళ్లింపు..

ఆర్కే బీచ్‌రోడ్డులోకి ఈనెల 20, 21 తేదీల్లో సాధారణ వాహనదారులకు, సందర్శకులకు ప్రవేశం లేదు. నిర్దేశిత పాస్‌లు ఉన్నవారు మాత్రమే తమకు కేటాయించిన ప్రాంతంలో వాహనాలు పార్కింగ్ చేసి కంపార్టుమెంట్లకు వెళ్లాలి.

- ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకూ బీచ్ రోడ్డును ఆనుకుని ఉన్న వివిధ కాలనీల్లో నివాసం ఉంటున్న ప్రజలు ఈ నెల 20వ తేదీ రాత్రి 12 నుంచి ఈనెల 21వ తేదీ రాత్రి 12 గంటల వరకు వాహనాల ద్వారా బీచ్ రోడ్డు వైపు రాకూడదు.

- ఆనందపురం ఫ్లైఓవర్ నుంచి నగరంలోకి భారీ వాహనాలను అనుమతించబడవు. ఆనందపురం జంక్షన్ నుంచి డైవర్షన్ తీసుకుని పెందుర్తి, అనకాపల్లి మీదుగా జాతీయ రహదారిపైకి వెళ్లాల్సి ఉంటుంది.
- అనకాపల్లి నుంచి వచ్చే భారీ వాహనాలు (నిత్యావసర వస్తువులు మినహా) నగరంలోకి ప్రవేశించడానికి వీల్లేదు.
- పెందుర్తి జంక్షన్ నుంచి నగరంలోకి భారీ వాహనాలు ప్రవేశం నిషిద్ధం
- మద్దిలపాలెం ఇంజనీరింగ్ కాలేజీ ఆర్చ్ నుంచి త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌వైపు వీఐపీ వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుంది.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

జ్ఞానాపురం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి) : స్థానిక జూబ్లీ పాఠశాల సమీపంలో ఉన్న రోడ్డుపై గుర్తు తెలియని వృద్ధురాలు (63) గురువారం మృతి చెందడంతో 41వ వార్డు టీడీపీ అధ్యక్షుడు ఐతి మధుబాబు, రవిబాబు తమ సొంత ఖర్చులతో అంత్యక్రియలు నిర్వహించారు. అవర్ హ్యాండ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు పిల్లి గోవింద రాజు, సానబాని ఫ్రాన్సిస్, కిలాడి జీవన్, తదితరులు వృద్ధురాలి మృతదేహానికి కాన్వెంట్ శ్మశాన వాటికలో అంత్యక్రియలు జరిపించారు.

ఫీజుల దోపిడీ అరికట్టాలి

ఏఐఎస్ఎఫ్ డిమాండ్



ఆందోళన చేస్తున్న ఏఐఎస్ఎఫ్ ప్రతినిధులు

సీతంపేట, జూన్ 19, (ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రుల నుంచి వేల రూపాయిలు దోచుకుంటున్న శ్రీచైతన్య విద్యా సంస్థల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉల్లం నాగరాజు డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆశీల్‌మెట్ట శ్రీచైతన్య సాయి సుధా క్యాంపస్ వద్ద ఆందోళన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ దృష్టి సారించి ఫీజుల దోపిడీని అరికట్టాలని నినాదాలు చేశారు. ఫీజులు పేరుతో దోచుకుంటున్న కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

నిరాశ్రయుల వసతి గృహంలో శానిటరీ ప్యాడ్స్ వితరణ



శానిటరీ ప్యాడ్స్ అందిస్తున్న దాతలు

అక్కయ్యపాలెం, జూన్ 18 (ఆంధ్రజ్యోతి) : టీఎస్సార్ కాంప్లెక్స్‌లోని నిరాశ్రయుల వసతి గృహంలో ఆశ్రయం పొందుతున్న నిరాశ్రయలకు వైజాగ్ ఆల్ఫా లేడీస్ సర్కిల్ ప్రతినిధులు శానిటరీ ప్యాడ్స్‌ను గురువారం అందజేశారు. ఈ మేరకు వాటిని వసతిగృహం మేనేజర్ కె.జ్యోతిర్మయికి అందించారు. కార్యక్రమంలో వైజాగ్ ఆల్ఫా చైర్‌పర్సన్ ఖుష్బూ నీలిమ, ఏయూటీడీ కార్యదర్శి ప్రగడ వాసు, జ్యోతిర్మయి పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆనంద్‌కుమార్



నియామక పత్రాన్ని అందుకుంటున్న వి.ఆనంద్ కుమార్

మురళీనగర్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి) ; విశాఖ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శిగా 49వ వార్డు బర్మాక్యాంపునకు చెందిన వి.ఆనంద్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ విశాఖ అధ్యక్షుడు ఎ.వెంకటపద్మరాజు చేతుల మీదుగా గురువారం ఆనంద్‌కుమార్ నియమాకపత్రం స్వీకరించారు. అలాగే, సంయుక్త కార్యదర్శిగా కె.శ్రీనివాస్ ఎన్నికయ్యారు. తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తామని వీరిద్దరూ పేర్కొన్నారు.

‘పోరాడితేనే విజయం వరిస్తుంది’



ఆర్‌వీఎస్‌రావును సత్కరిస్తున్న యూనియన్ నాయకులు

మర్రిపాలెం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): కార్మికుల సమస్యలపై పోరాడినప్పుడే విజయం సాధించగలమని ఈస్ట్‌కోస్ట్ రైల్వే శ్రామిక్ యూనియన్ జోనల్ అధ్యక్షుడు ఆర్‌వీఎస్‌ఎస్‌రావు అన్నారు. గురువారం మర్రిపాలెంలోని ఈస్ట్‌కోస్ట్ రైల్వే శ్రామిక్ యూనియన్ కార్యాలయంలో గురువారం నూతనంగా ఎన్నికైన సీవోబీ జాయింట్ కార్యదర్శి ఆర్.కనకరావును సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్వీఎస్ఎస్ రావు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేసినప్పుడే ఏ సంఘానికైనా గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో డివిజనల్ కో-ఆర్డినేటర్ పీఆర్‌ఎంరావు, సీవోబీ సత్యనారాయణ, బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్.రవికుమార్, ఎం.వెంకటరావు, దిలీప్, అధికసంఖ్యలో రైల్వే కార్మికులు, నాయకులు పాల్గొన్నారు

కొత్తవలస రైల్వే స్టేషన్‌లో టికెట్ తనిఖీలు

330 కేసుల నుంచి రూ.లక్ష జరిమానా వసూలు



రైల్వే టికెట్ చెకింగ్ సిబ్బంది

విశాఖపట్నం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి) : వాల్తేరు డివిజన్ పరిధిలోని కొత్తవలస రైల్వే స్టేషన్‌లో గురువారం టికెట్ తనిఖీలు చేపట్టారు. కమర్షియల్ విభాగం, ఆర్పీఎఫ్ సిబ్బంది సమన్వయంతో చేపట్టిన టికెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారితో పాటు పార్శిల్ బుకింగ్ ద్వారా తీసుకువెళ్లాల్సిన లగేజీని కోచ్‌లో తీసుకువెళుతున్న వారిపై 330 కేసులు నమోదు చేసి వారి నుంచి రూ.లక్ష జరిమానాలు వసూలు చేసినట్టు సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. సురక్షిత ప్రయాణ పద్ధతులు పాటించాలని, చెల్లుబాటు అయ్యే టికెట్లతో మాత్రమే ప్రయాణం చేయాలని, రైలు దిగి ఎక్కే సమయంలో జాగ్రత్తలు పాటించడంతోపాటు భద్రతపై దృష్టి సారించాలని సీనియర్ డీసీఎం సూచించారు.

5 లక్షల మంది సమీకరణ

... 3వ పేజీ తరువాయి

3.32 లక్షలు వచ్చాయి. అలాగే ఆసనాలు వేసేవారికి 5,06,053 మ్యాట్లు సిద్ధం చేశారు. కార్యక్రమం పూర్తయిన తరువాత ఎవరి మ్యాట్ వారు ఇంటికి తీసుకువెళ్లిపోవచ్చు. కార్యక్రమం తిలకించడానికి 335 ఎల్‌ఈడీ స్ర్కీన్లు పెట్టారు. అలాగే సమాచారం కోసం 326 వైఫై సెంటర్లు నెలకొల్పారు. 3.5 లక్షల మందితో యోగాసనాలు వేయించానికి 5,451 మంది మాస్టర్ ట్రైనర్లు, 1,44,310 మందికి శిక్షణ ఇచ్చారు. వీరంతా కలిసి కార్యక్రమాన్ని ముందుకు నడిపిస్తారు.

కోరాపుట్, సుకు కొత్త రైల్వే లైనులో సీఆర్ఎస్ తనిఖీలు

విశాఖపట్నం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి) : కోరాపుట్, సుకు స్టేషన్ల మధ్య కొత్తగా నిర్మించిన 11.161 కి.మీ విద్యుతీకరించిన డబుల్ లైనును సౌత్ ఈస్ట్రన్ రైల్వే సర్కిల్ రైల్వే సేఫ్టీ కమిషనర్ బ్రిజేష్‌కుమార్ తనిఖీ చేశారు. ఈ మార్గంలో 25 టన్నులో యాక్సిల్ లోడ్‌కు అనుగుణంగా వేసిన పట్టాలతో పాటు చిన్న వంతెనలు, వక్రతలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం నిర్వహించిన ట్రయిల్ రన్ విజయవంతం కావడంతో కమిషినింగ్ చేసేందుకు అనుమతి ఇచ్చారు. కోరాపుట్, రాయగడ డబ్లింగ్ లైనులో భాగమైన ఈ ప్రాజెక్టులో సివిల్ ఇంజనీరింగ్, సిగ్నల్ అండ్ టెలికాం, ఎలక్ట్రికల్ విభాగాలు చేసిన కృషిని అభినందించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా స్టేషన్ యార్డులలో వేసిన కొత్త క్రాస్ ఓవర్లు, హై లెవెల్ ప్లాట్‌ఫామ్‌లు, వంతెనలు, ట్రాఫిక్ సౌకర్యాలను సేఫ్టీ కమిషన్ పరిశీలించారు. ఈ పర్యటనలో డీఆర్‌ఎం లలిత్ బొహ్రా, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే

మర్రిపాలెం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ విశాక 53వ వార్డు మర్రిపాలెంలోని ఆంధ్రకేసరినగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డేను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖ అర్బన్ సీడీపీవో నీలమ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారుల భవితకు బాటలు వేస్తాయన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ టీడీపీ కార్పొరేటర్ పొలమరశెట్టి నర్సకుమారి చిన్నారులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ జ్యోతి, మహిళ సంరక్షణ కార్యదర్శులు భవానీ, స్వప్న అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గిన్నిస్ రికార్డుపై గురి

... 3వ పేజీ తరువాయి

వేయిమందినే అనుమతిస్తారు. వీటిలో తర్ఫీదు పొందినవారు మాత్రమే యోగాసనాలు వేస్తారు. ఆ తరువాత వుడా పార్క్ నుంచి భీమిలి వరకూ మిగిలిన కంపార్టుమెంట్లను రెండు సైజుల్లో తయారుచేశారు. ఒక దాంట్లో 672 మంది, మరో దాంట్లో 1,350 మంది పడతారు. ఎవరు ఏ కంపార్టుమెంట్‌లోకి వెళ్లాలనేది వార్డు, గ్రామ సచివాలయాలతో మ్యాపింగ్ చేశారు. సచివాలయాల సిబ్బందికి వారిని తీసుకువెళ్లే బాధ్యత అప్పగించారు.

ప్రతిచోట 30 మంది సేవకులు

ప్రతి కంపార్టుమెంట్‌కు గెజిటెడ్ అధికారిని ఇన్‌చార్జిగా వేశారు. ఒక యోగా ఇన్‌స్ట్రక్టర్, ముగ్గురు యోగా డిమాన్‌స్ట్రేటర్లు, పది మంది వలంటీర్లు, తాగునీటి సరఫరాకు ఒక ఇన్‌చార్జి, ఆహారం సరఫరాకు ఒకరు, పర్యవేక్షణకు ఇద్దరు సూపర్‌వైజర్లు, శానిటేషన్‌కు నలుగురు, రెండు టాయిలెట్లకు ఒకరు చొప్పున క్లీనర్, ఒక ఏఎన్‌ఎం, ఒక ఆశ వర్కర్, నలుగురు కలాసీలను కేటాయించారు. వీరంతా కంపార్టుమెంట్‌లో ఆసనాలు వేసేవారికి సేవలు అందిస్తారు.

ప్రజల అవసరాలకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంపు

... 3వ పేజీ తరువాయి

100 ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించామన్నారు. ప్రస్తుతం విశాఖలో 750 బస్సులు ఉన్నాయని, మరిన్ని పెంచుతామన్నారు. కార్యక్రమంలో విజయనగరం జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేఎస్ బ్రహ్మానందరెడ్డి, విశాఖపట్నం రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు, డిప్యూటీ చీఫ్ పర్సనల్ మేనేజర్ ఎం.సుధాబిందు, ద్వారకా బస్ స్టేషన్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ పీబీఎంకె రాజు, పర్సనల్ ఆఫీసర్ జె.తిరుపతి, విజిలెన్స్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

యోగా సాధనలో ఉత్సాహంగా విద్యార్థులు



జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

కంచరపాలెం,జూన్ 19(ఆంధ్రజ్యోతి): నిత్యం యోగా సాధనతోనే సంపూర్ణ ఆరోగ్యం సొంతమవుతుందని కంచరపాలెం ప్రభుత్వ కెమికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.వి.రమణ పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతు ప్రతి ఒక్కరు యోగాను జీవితంలో భాగంగా చేసుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులు ఆసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అక్కయ్యపాలెంలో..

అక్కయ్యపాలెం: శనివారం జరగనున్న అంతర్జాతీయ యోగాంధ్ర దినోత్సవానికి ప్రతి ఒక్కరూ హాజరవ్వాలని జీవీఎంసీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయంతి రాధాకుమారి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. గ్రేటర్ విశాఖ 26వ వార్డు ఎన్జీజీవోస్ కాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో గురువారం సాయంత్రం విద్యార్థులు యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం రాధాకుమారి మాట్లాడుతూ యోగా కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికి మాత్రమే కాకుండా మానవత్వం, పర్యావరణ పరిరక్షణ, ప్రపంచ ఐక్యత స్ఫూర్తిని కూడా ప్రతిబింబిస్తుందన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఉపాధ్యాయుడు ఆర్.శ్రీనివాసరావు, ఎన్‌సీసీ ఆఫీసర్ ఎంఎస్వీ విశ్వనాధం, పీడీ ఎ.సునంద్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డాబాగార్డెన్స్‌లో

డాబాగార్డెన్స్: విద్యార్థి దశ నుంచే జీవితంలో యోగా భాగస్వామ్యం కావాలని ఎస్ఆర్‌డీజీ పాఠశాల ప్రిన్సిపాల్ వై.పద్మజ అన్నారు. గురువారం పాఠశాల ఆవరణలోని 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగా ప్రాముఖ్యతలను తెలియజేస్తూ విద్యార్థులకు యోగాసనాలు శిక్షణ ఇప్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సూర్య నమస్కారాలు, మెడిటేషన్, వివిధ యోగా ఆసనాలలో శిక్షణ ఇప్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎందో శ్రద్ధతో పాల్గొన్నారని అన్నారు. చదువుతో పాటు వ్యాయామం కూడా అవసరమని, ఆరోగ్యమే మహాభాగ్యమని అన్నారు.

‘యోగాతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం అవసరం’

మహారాణిపేట: యోగా సాధన అపారమైన ఆరోగ్యాన్ని అందిస్తుందని ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణురాలు మదుమిత కృష్ణ అన్నారు. 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జగదాంబ జంక్షన్‌లో ఒక హోటల్‌లోని ‘యోగా సమతుల్య ఆహారం’ అనే అంశంపై చర్చా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శారీరక మానసిక ఆధ్యాత్మిక శ్రేయస్సును పెంపొందించటంలో యోగా సమగ్ర ప్రయోజనాలను అందిస్తుందని పేర్కొన్నారు.

ప్రతిరోజు యోగా చేయడంతో పాటు ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. మంచి ఆహారాన్ని తీసుకోవడం వల్ల శరీరంలో చెడు కొలస్ట్రాల్ చేరకుండా, ఆరోగ్యంగా ఉంటామని ఆమె అన్నారు.



ఎస్ఆర్‌డీజీ పాఠశాలలో ఆసనాలు వేస్తున్న విద్యార్థులు

అర్చకుడు అదృశ్యంపై ఫిర్యాదు

భీమునిపట్నం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని భ్రమరాంబికా సహిత చోడేశ్వర స్వామి ఆలయం అర్చకుడు ఏడిద గణేశ్ సుబ్రహ్మణ్యశర్మ (49) కొద్ది రోజులుగా కనిపించడం లేదని అతని భార్య మాధురి పోలీసులకు ఫిర్యాదు చేశారు.వాస్తవానికి ఆమె ఈనెల 13న ఫిర్యాదు చేయగా పోలీసులు ఇప్పటివరకూ ఆవిషయాన్ని వెల్లడించలేదు. పట్టణంలోని మెయిన్ రోడ్‌లో శివాలయానికి సమీపంలో అద్దె ఇంట్లో సుబ్రహ్మణ్యశర్మ కుటుంబ సభ్యులతో కలిసి ఉంటున్నారు. గత నెల 24న తిరుపతి వెళ్లారు. మరుసటిరోజు తిరుపతి చేరినట్టు ఫోన్ చేసి తెలియపరిచారు. 26న ఉదయం 7 గంటలకు స్వామివారి దర్శనం జరిగిందని ఆయన చెప్పినట్టు మాధురి ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ తరువాత నుంచి ఫోన్ స్విచ్ఛాఫ్ రావడంతో నాలుగైదు రోజులు గడిచినా జాడ తెలియకపోవడంతో కుటుంబ సభ్యులు తిరుపతి వెళ్లారు. అక్కడ కూడా ఆచూకీ తెలియకపోవడంతో తిరుపతి ఈస్ట్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అక్కడి నుంచి భీమిలి వచ్చి ఈనెల 13న స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పుడే మిస్సింగ్ కేసు నమోదు చేశారు. సీఐ తిరుమలరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు. కాగా అర్చకుడి అదృశ్యం పట్టణంలో చాలారోజులుగా చర్చనీయాంశంగా మారింది. ఈనెల 13న పోలీసులకు ఫిర్యాదు అందగా, ఇన్నాళ్లూ ఎందుకు గోప్యత పాటించారో తెలియడం లేదు. పోలీసుల తీరుపై పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

అగనంపూడి, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): అగనంపూడి, మంగళపాలెం సబ్ స్టేషన్ పరిధిలో నిర్వహణ పనులు చేపడుతున్నందున శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు ఏపీఈపీడీసీఎల్ సెక్షన్ ఏఈ లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా అగనంపూడి, ఉక్కు నిర్వాసిత కాలనీలు, పాత అగనంపూడి, శ్రీనివాసనగర్, శాంతి నగర్, అన్నపూర్ణానగర్, గల్లవానిపాలెం, శనివాడ, జాబిలి హిల్స్, దువ్వాడ, లక్కరాజుపాలెం, యాతపాలెం, శివాజీనగర్, మంగళపాలెం, వెదుళ్లనరవ, గంగవరం, శెట్టిపాలెం,లంకివానిపాలెం,అజనగిరి ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

విద్యా మిత్ర కిట్ల పంపిణీ

గాజువాక, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): విద్యార్థలందరూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని టీడీపీ 65వ వార్డు అధ్యక్షుడు గోమాడ వాసు సూచించారు. వార్డు పరిధిలోని ఇంద్ర కాలనీ స్కూల్‌లో గురువారం విద్యార్థులకు గురువారం విద్యా మిత్ర కిట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నతంగా చదువుకోవాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎండీ రఫీ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

68వ వార్డు వైసీపీ అధ్యక్షుడిగా సంద్రాన నూకరాజు



అక్కిరెడ్డిపాలెం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): వైసీపీ 68వ వార్డు అధ్యక్షుడిగా సంద్రాన నూకరాజు, 69వ వార్డు అధ్యక్షుడిగా బోగాది సన్యాసిరావులను పార్టీ జిల్లా అధిష్ఠానం గురువారం నియమించింది. తనపై నమ్మకంతో బాధ్యతలను అప్పగించిన జిల్లా నాయకుల ఆశయాలకు అనుగుణంగా వార్డులో పార్టీ పునఃవైభవానికి కృషి చేస్తానని సంద్రాన నూకరాజు తెలిపారు.

డీసీసీబీకి రూ.1.96 కోట్ల లాభం

పర్సన్ ఇన్‌చార్జి కోన తాతారావు



మాట్లాడుతున్న కోన తాతారావు

విశాఖపట్నం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): గడచిన ఆర్థిక సంవత్సరానికి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు రూ.1.96 కోట్ల నికర లాభం ఆర్జించినట్టు పర్సన్ ఇన్‌చార్జి కోన తాతారావు తెలిపారు. బ్యాంకు ప్రధాన కార్యాలయంలో జరిగిన 62వ మహా జనసభ లో ఆయన మాట్లాడుతూ బ్యాంకు లాభాలు ఆర్జించడానికి కృషిచేసిన అధికారులు, సిబ్బందికి ప్రోత్సాహకంగా పది రోజుల వేతనం మంజూరుచేస్తున్నట్టు ప్రకటించారు. ఇంకా పలు అంశాలతో రూపొందించిన అజెండాపై సమావేశంలో చర్చించి ఆమోదం తెలిపారు. డీసీఎంఎస్ పర్సన్ ఇన్‌చార్జి కోట్ని బాలాజీ, ప్రాథమిక సహకార సంఘాల పర్సన్ ఇన్‌చార్జులు, నాబార్డు నుంచి డీడీఎం జి.సామంత్‌కుమార్, ఆప్కాబ్ డీజీఎం/బ్యాంకు నోడల్ అధికారి రాజీవ్‌బాబు, డీసీసీబీ సీఈవో డీవీఎస్ వర్మ ఇతర అధికారులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **కుబేర** : మెలోడి, సంగం, శ్రీరామా, లీలామహల్, కామేశ్వరి, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ), నటరాజ్ (పెందుర్తి).
- **8 వసంతాలు** : శ్రీ వెంకటేశ్వర, శ్రీకన్య, లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), కన్య హెవెన్ (గాజువాక).
- **సితారే జమీన్ పర్** : జగదాంబ
- **డ్రాగన్ 3డి / భైరవం** : శారద
- **28 ఇయర్స్ లేటర్ / డ్రాగన్** : రమాదేవి
- **థగ్ లైఫ్** : మౌర్య (గోపాలపట్నం), లిఖిత (శ్రీహరిపురం), సీతారామయ్య (పరవాడ).
- **సింగిల్** : సప్తగిరి (తగరపువలస)
- **శుభం**: కిన్నెర, గణేష్ (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 23, టమాటా 22, వంకాయలు (తెలుపు) 38, వంకాయలు (నలుపు) 30, బెండకాయలు 24, పచ్చిమిర్చి 46, కాకరకాయలు 40, బీరకాయలు 32, ఆనపకాయ 16, కాలీఫ్లవర్ 36, క్యాబేజీ 20, క్యారెట్ 40 దొండకాయలు 18, బంగాళదుంపలు 19, అరటికాయ (పె) 10, మునక్కాడలు (కిలో) 80, అల్లం (పాతది) 52, బరబాటి 36, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 70, బద్దచిక్కుడు 50, దోసకాయలు 16, వెల్లుల్లి (పెద్దవి) 90, కొబ్బరికాయ (పెద్దది) 24, బీన్స్ (పెన్సిల్) 56, కీరదోస 30, క్యాప్సికమ్ 70, పొట్లకాయ (పెద్దది) 40, చేమదుంపలు 36, చిలగడదుంపలు 30, కంద 56, గోరుచిక్కుడు 38, దేముడుచిక్కుడు 56, కూరపెండలం 26, బ్రకోలి 45, నూల్‌కోల్ 34, పనసపొట్టు 160, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 4, చుక్కకూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 20, కర్రపెండలం 18, మామిడి అల్లం 56, బొప్పాయి 30, బూడిద గుమ్మడికాయ 20, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)	
విశాఖపట్నం	565
విజయనగరం	569
శ్రీకాకుళం	569

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	80
లైవ్ ధర	100
విత్ స్కిన్	170
స్కిన్‌లెస్	180



సుజాతనగర్‌లోని దాట్ల కన్వెన్షన్‌లో జరిగిన కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేశ్‌ను సత్కరించి జ్ఞాపిక అందజేస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు



యోగాంధ్ర నిర్వహణకు సంబంధించి గాజువాక క్లబ్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ ఎం.శ్రీభరత్

యోగాంధ్రతో విశాఖకు యోగం

- అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి
- రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేశ్
- చరిత్రలో నిలిచిపోయేలా యోగాంధ్ర: ఎంపీ శ్రీభరత్
- 56, 57 వార్డుల నాయకులు, సచివాలయ సిబ్బందితో పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు సమీక్ష
- పలుచోట్ల సంసిద్ధత కార్యక్రమాల నిర్వహణ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పి.గణబాబు

పెందుర్తి, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డే లక్ష్యంగా ఐదు లక్షల మందితో నగరంలో ఈ నెల 21న నిర్వహించనున్న యోగాంధ్ర కార్యక్రమంతో విశాఖకు అంతర్జాతీయ స్థాయిలో యోగం లభించనున్నదని రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. యోగాంధ్ర జన సమీకరణ ఏర్పాట్లపై పెందుర్తి పట్టణ, గ్రామీణ ప్రాంతాల అధికారులతో గురువారం ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు ఆధ్వర్యంలో సుజాతనగర్‌లోని దాట్ల కన్వెన్షన్‌లో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల, ఎమ్మెల్యే పంచకర్ల సంయుక్తంగా యోగాంధ్ర కోసం పెందుర్తి ప్రాంతం నుంచి తరలివెళ్లనున్న ప్రజలకు రవాణా సౌకర్యం, గ్రామాలు,వార్డుల వారీగా బస్సుల పాయింటు, వలంటీర్ల సేవలు, కాంటాక్టు చేయవలసిన సభ్యుల సెల్ నంబర్లు, భద్రతా అంశాలపై సమీక్షించారు. 21వ తేదీ వేకువ జాము 4 గంటలకల్లా కేటాయించిన పాయింట్ల వద్దనున్న బస్సుల్లో ప్రజలు కూర్చునేలా ఆయా ప్రాంతాల నాయకులు, వలంటీర్లు పటిష్ఠ చర్యలు చేపట్టాలని సూచించారు. యోగా కంపార్ట్‌మెంట్లకు గంట ముందే ప్రజలు చేరుకునేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. అధికారులు, వలంటీర్లు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో వ్యవహరించి నియోజకవర్గం నుంచి 40 వేల మంది యోగాకు హాజరయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. తొలుత మంత్రిదుర్గేశ్‌ను ఎమ్మెల్యే పంచకర్ల ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. సమావేశంలో జడ్పీ హేమవతి, కార్పొరేటర్ సేనాపతి వసంత శంకరరావు, నాయకులు గొర్లె రామునాయుడు, ఎ.సింహాచలం, కరక దేవుడు, డి.మధు, పి.పార్వతి, ఎస్.సోమశేఖర్, కె.మధు, తదితరులు పాల్గొన్నారు.

260 బస్సుల ఏర్పాటు

పెందుర్తి నుంచి 16 వేల మందిని యోగా దినోత్సవ కార్యక్రమానికి తరలించేందుకు 260 బస్సులను సిద్ధం చేశారు. మండలంలో గల 15 పంచాయతీల పరిధిలో గల 24 గ్రామాలకు వంద బస్సులను కేటాయించారు. అలాగే పెందుర్తి పరిధిలో గల 93 నుంచి 97 వార్డులకు 160 బస్సులను కేటాయించడం జరిగింది. పాయింట్ కోడ్, సర్వీస్ నంబర్, పికప్ పాయింట్, మొబలైజేషన్ చేసే వ్యక్తి పేరు, సెల్ నంబర్, నిర్వహణ అధికార యంత్రాగం పేర్లు, కాంటాక్టు నంబర్లతో జాబితాను రూపొందించారు. ఇందుకోసం 600 మంది సిబ్బంది సేవలందించనున్నారు. ఇదిలావుండగా గురువారం పెందుర్తిలో జనసేన నాయకుడు వేగి దివాకర్ ఆధ్వర్యంలో ప్రజలు యోగా సాధన చేశారు. కాగా నియోజకవర్గం నుంచి 50 వేల మందిని యోగాంధ్రకు తరలించాలన్నది లక్ష్యమని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. ఇందుకోసం అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో సమన్వయ ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.

చరిత్రలో నిలిచిపోయేలా..: ఎంపీ శ్రీభరత్

గాజువాక: చరిత్రలో నిలిచిపోయేలా ఈ నెల 21 యోగాంధ్ర వేడుకలను నగరంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నామని ఎంపీ శ్రీభరత్ అన్నారు. గాజువాక క్లబ్‌లో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ ఖ్యాతి మరింత ఇనుమడింపజేసేలా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుతామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబునాయుడుతో పాటు పలువురు ప్రముఖులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. విశాఖకు రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. పెట్టుబడులకు విశాఖ ఎంతో అనుకూలమని పేర్కొన్నారు. అందరూ యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని ఎంపీ సూచించారు. నగరంలో యోగాంధ్రను నిర్వహించడం శుభ పరిణామమని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పారిశ్రామిక ప్రాంతం నుంచి భారీ ఎత్తున ప్రజలు హాజరు కావాలని శ్రీభరత్ కోరారు. సమావేశంలో తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ, డీసీసీబీ పర్సన్ ఇన్‌చార్జి కోన తాతారావు, టీడీపీ గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, పలువురు కార్పొరేటర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జడ్పీ శేషాద్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరూ కృష చేయాలని కోరారు.

ఆర్పీపేట (కంచరపాలెం)/ఎన్.ఎ.డి.జంక్షన్: యోగా దినోత్సవ ఏర్పాట్లపై పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు వార్డు నాయకులు, సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. 56, 57, 52 వార్డులకు చెందిన వివిధ సచివాలయాలు, స్థానిక నాయకులకు అప్పగించిన బాధ్యతలను వివరించారు.



నెల్లిముక్కు మైదానంలో యోగా సాధన చేస్తున్న కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి, టీడీపీ నాయకుడు వెంకట రమణారెడ్డి తదితరులు



యోగాంధ్ర వేడుకలకు కోరమాండల్ మైదానాన్ని సిద్ధం చేస్తున్న దృశ్యం



86వ వార్డు శాతవాహన నగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న వాకర్లు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్రకు ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు, తదితర ప్రముఖులు హాజరవుతున్నందున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రజలను తరలించేందుకు అన్ని సచివాలయాల పరిధిలో బస్సులను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలన్నారు. సమావేశంలో కూటమి నాయకులు వైటీఆర్, ఎం.వాసుదేవరావు, వి.చంద్రశేఖర్, సురేశ్, సచివాలయ అడ్మిన్లు, తదితరులు పాల్గొన్నారు.

పెదగంట్యాడ: ఇక్కడి నెల్లిముక్కు గ్రౌండ్‌లో యోగా శిక్షణ తరగతులను నిర్వహించారు. నగరంలో జరగున్న యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేసుకున్న యువతీ యువకులు ఇక్కడ శిక్షణ పొందుతున్నారు. యోగా గురువు బొడ్డు గిరి, ప్రమోటర్లు పి.గురునాథరెడ్డి, దేవాడ ఈశ్వరరెడ్డిల ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి శిక్షణను ప్రారంభించి మాట్లాడారు. సర్వ వ్యాధులకు సంజీవనిలా యోగా పనిచేస్తుందన్నారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పులి వెంకటరమణారెడ్డి, యోగా సాధకులు జి.పెంటయ్యరెడ్డి, బి.అప్పలరెడ్డి, ఎన్.అప్పలరెడ్డి, జి.అప్పలరాజు, పైడి రాజు, ఎన్.అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురం: కోరమాండల్ ఎరువుల కర్మాగారం క్రీడా మైదానంలో యోగంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వెయ్యి మంది యోగాసనాలు వేసేలా మైదానాన్ని తీర్చిదిద్దుతున్నారు. ఇందులో భాగంగా మైదానంలో పేరుకుపోయిన చెత్తాచెదారం, వ్యర్థాలను తొలగిస్తున్నారు. కోరమాండల్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు కార్మికులు, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా సంస్థ అధికారులు చర్యలు చేపట్టారు.

అగనంపూడి: స్థానిక దుర్గమాంబ ఆలయ ప్రాంగణంలో మహాత్మాగాంధీ స్వచ్ఛంద సంస్థ, బొర్రమాంబ పారాయణ సమితి సంయుక్త ఆధ్వర్యంలో యోగాంధ్ర సంసిద్ధత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు చిత్తా రామారావు మాట్లాడుతూ నిత్యం యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చిని, అందువల్ల అందరూ యోగాను దిన చర్యలో భాగం చేసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం పలువురు భక్తులు, మహిళలకు యోగాసనాలపై శిక్షణ ఇచ్చారు.

కూర్మన్నపాలెం: అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం చేయాలని కోరుతూ 86వ వార్డు పరిధి శాతవాహన నగర్‌లో ఆర్ఆర్ వాకర్స్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొండా ఎల్లాజీ మాట్లాడుతూ యోగా సాధనతో మానసిక, శారీరక రుగ్మతలు తొలగుతాయన్నారు. ఈ నెల 21న నగరంలో జరిగే యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అసోసియేషన్ సభ్యులు రామచంద్రదాస్, బాస్కరరావు, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆటోనగర్: యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇక్కడి వాసీవా కార్యాలయంలో ఎంఎస్ఎంఈ, వాసీవా సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక యోగాభ్యాసాల కార్యక్రమాన్ని నిర్వహించారు. పారిశ్రామిక వేత్తలు యోగాసనాలు వేసి వాటి వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వాసీవా అధ్యక్షుడు సజ్జ పాండురంగప్రసాద్ మాట్లాడుతూ రోజూ యోగా చేయడం వల్ల మానసిక ప్రశాంతత, ఒత్తిడి లేని జీవితం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో వాసీవా సెక్రటరీ రాంప్రసాద్, కోశాధికారి పరుచూరి ప్రభాకర్, ఎంఎస్ఎంఈ ఏడీ చంద్రమౌళి, ప్రభాకర్, రామభద్రరాజు, నవీన్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

గోపాలపట్నం: యోగాంధ్ర కార్యక్రమానికి భారీగా జనాలు తరలివెళ్లడానికి వార్డు స్థాయిలో నాయకులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. పశ్చిమ నియోజకవర్గం నుంచి సుమారు 30 వేల మంది తరలివెళ్లే అవకాశం ఉందని ఎమ్మెల్యే గణబాబు తెలిపారు. కార్పొరేటర్లు, వార్డు కమిటీ సభ్యులు, ఆర్పీలు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో జనాలను తరలించడానికి ప్రణాళిక రూపొందించుకున్నారు. ఇప్పటికే నాయకులు, సచివాలయ సిబ్బంది, ఆర్పీలు ఇంటింటికీ వెళ్లి యోగాంధ్ర కార్యక్రమానికి వచ్చేవారి పేర్లను నమోదు చేసుకున్నారు.

అక్కిరెడ్డిపాలెం: యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు శనివారం ఉదయం 6 గంటలకు భెల్ హెచ్‌పీవీపీ ఫ్రెండ్స్ యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో భెల్ కళాభారతిలో సంస్థ యాజమాన్యం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. అలాగే అక్కిరెడ్డిపాలెం హైస్కూల్‌లో విద్యార్థులతో యోగాసనాలు వేయించేందుకు గాను పాఠశాల ప్రాంగణంలో మ్యాట్‌లను ఏర్పాటు చేశారు. మింది హైస్కూల్, డెయిరీ హైస్కూల్, షీలానగర్ అనురాధ పెట్రో సర్వీస్ సెంటర్ వద్ద యోగాంధ్ర కార్యక్రమ నిర్వహణకు సంబంధించి నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

షిప్‌యార్డుకు 84 వసంతాలు



మల్కాపురం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక రాజధాని స్థాయికి విశాఖపట్నం ఎదిగేందుకు అనేక పరిశ్రమలు దోహదపడుతున్నాయి. అయితే అందుకు బీజం పడింది మాత్రం షిప్‌యార్డు నిర్మాణంతోనే. విశాఖలో తొలి పరిశ్రమ ఇదే. 1941 జూన్ 21న గుజరాత్‌కి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త వాల్‌చంద్ హీరాచంద్ సింధియా స్టీమ్ నావిగేషన్ కంపెనీ పేరుతో విశాఖలో నౌకా నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. షిప్‌యార్డుకు ముందు జల రవాణా కోసం ఇతర దేశాలపై ఆధారపడే పరిస్థితి ఉండేది. షిప్‌యార్డుకు శుక్రవారంతో 84 వసంతాలు పూర్తయ్యాయి. ఈ కాలంలో ఎన్నో విజయాలు సాధించి నౌకా నిర్మాణ రంగంలో అంతర్జాతీయ పోటీతో దూసుకువెళ్తోంది. 1948 మార్చి 14 జల ఉషా నౌకను జలప్రవేశం చేశారు. ఇక్కడ నౌకలు, సబ్‌మెరైన్ల నిర్మాణం, మరమ్మతులు జరుగుతుంటాయి. ఈ సంస్థను 1961లో జాతీయం చేసిన తరువాత హిందుస్థాన్ షిప్‌యార్డుగా నామకరణం చేశారు. 2010 లో జల రవాణా మంత్రిత్వశాఖ నుంచి కేంద్ర రక్షణ శాఖలో విలీనం చేశారు. షిప్‌యార్డు చరిత్రలో 2022లో రూ.613 కోట్ల ఉత్పత్తిని నమోదయింది. దాదాపుగా 200కు పైగా నౌకలను నిర్మించింది. బల్క్ క్యారియర్‌లు, ఆఫ్‌షోర్స్ పెట్రోలింగ్ నౌకలు, సర్వే షిప్‌లు, డ్రిల్ షిప్‌లు, ఆఫ్‌షోర్స్ ప్లాట్‌ఫామ్‌లు, అణుశక్తితో జలంతర్గామిని నిర్మిస్తోంది.

టీడీపీ 'చోడవరం' పరిశీలకునిగా 'వేగి'



పెందుర్తి, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి జిల్లా చోడవరం అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ సంస్థాగత ఎన్నికల పరిశీలకునిగా ఏపీ గవర కార్పొరేషన్ డైరెక్టర్, పార్టీ 96వ వార్డు అధ్యక్షుడు వేగి పరమేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు టీడీపీ కేంద్ర కార్యాలయం నుంచి గురువారం ఉత్తర్వులు విడులయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. తనకు ఈ బాధ్యతలను అప్పగించిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

కాంట్రాక్టు కార్మికులను తొలగించవద్దని వినతి

ఉక్కుటౌన్‌షిప్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): స్టీల్ ప్లాంటులో ఇటీవల కాలంలో తొలగించిన కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ ఎంపీ ఎం.శ్రీభరత్‌కు ఉక్కు అఖిలపక్ష కార్మిక సంఘ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. గాజువాక విచ్చేసిన ఎంపీని గురువారం పలువురు కార్మిక నాయకులు కలిసి సమస్యలను విన్నవించారు. ఎన్నో ఏళ్లుగా పరిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను ఉక్కు యాజమాన్యం విధుల నుంచి తొలగించడం సమంజసం కాదన్నారు. ఎంపీని కలిసిన వారిలో నాయకులు పీవీ నగేశ్, వంశీకృష్ణ, మంగరాజు, రమణ, నూకరాజు ఉన్నారు.



ఏయూలో విదేశీ విద్యార్థుల యోగా సాధన

విశాఖపట్నం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ హాస్టల్ విద్యార్థులు గురువారం సాయంత్రం యోగా ప్రాక్టీస్ చేశారు. ఈ నెల 21న అంతర్జాతీయ యోగా వేడుకల్లో పాల్గొనేందుకు సిద్ధమవుతున్న 30 మంది విదేశీ విద్యార్థులు ఆసనాలను సాధన చేశారు. వీరికి జపాన్ కు చెందిన ట్రైనర్ సోకో టాక్యూచీ శిక్షణ ఇచ్చారు.




స్వామివారికి నైవేద్యాన్ని సమర్పిస్తున్న అర్చకులు

శ్రీవారికి తిరుప్పావడ సేవ

అక్కిరెడ్డిపాలెం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): షీలానగర్ ఎస్టీబీఎల్ ప్రాంగణంలోని తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో గురువారం శ్రీవారి తిరుప్పావడ సేవను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేంకటేశ్వర స్వామిని అర్చకులు పంచామృతాలతో అభిషేకించాక పుష్పాలు, తులసీదళాలతో అలంకరించి పూజలు చేశారు. సుమారు 30 కిలోల పులిహోరను స్వామివారి ముందు శ్రీవారి ఆకారంలో అమర్చి నైవేద్యంగా సమర్పించారు. కాగా అన్నదానానికి సత్తివానిపాలేనికి చెందిన ఎల్.స్వామి నాయుడు, సత్యవతి దంపతులు రూ.20 వేలు, నగరానికి చెందిన వెంకటరమణ, శ్రీహరిక దంపతులు రూ.పది వేలను అందజేశారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



- 21 యోగాసనాలతో ఈ నెల 21న విశాఖలో ప్రొటోకాల్ యోగా
- రోజువారీ సాధనతో అనేక అనారోగ్య సమస్యలకు చెక్
- యోగాను జీవితంలో భాగం చేసుకోవాలంటున్న నిపుణులు





అర్ధ చక్రాసనం

విశాఖపట్నం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యం సిద్ధిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. అనేక అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం పొందేందుకు అవకాశం ఉందని చెబుతున్నారు. యోగాలో భాగంగా వేసే ఒక్కో ఆసనంతో ఒక్కో హెల్త్ బెనిఫిట్ ఉంటుంది. దీర్ఘకాలిక సమస్యలకూ పరిష్కారం లభిస్తుందంటున్నారు. ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖ నగరంలో భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఎక్కడ చూసినా యోగా గురించే చర్చ. ఈ నేపథ్యంలో యోగా అంటే ఏమిటి.? యోగసనాల వల్ల కలిగే ప్రయోజనాలపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.

రోజూ యోగా చేస్తే ఆరోగ్యానికి మేలు. శారీరక సామర్థ్యం పెరుగుతుంది. మానసికంగానూ దృఢంగా ఉంచుతుంది. భావోద్వేగాలను నియంత్రించుకోవడం సులభమవుతుందని నిపుణులు చెబుతున్నారు. మారిన ఆహార అలవాట్లు, జీవనశైలితో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాటికి యోగా చక్కని పరిష్కారమంటున్నారు. యోగా సాధనతో ఎన్నో రకాల వ్యాధులను నయం చేసుకునే అవకాశముందని చెబుతున్నారు.

యోగా అంటే..?

యోగా అంటే ఆత్మను తెలుసుకోవడం. ఇది మతానికి, దేవుడికి సంబంధించినది కాదు. ప్రతి ఒక్కరిలో ఉండే జీవాత్మను పరమాత్మలో ఐక్యం చేయడాన్నే యోగాగా అభివర్ణిస్తారు. పతంజలి మహర్షి చెప్పినట్టు యోగా అంటే మనసు, ఇంద్రియాలను ఒకచోట నిలుపుదల చేయడం. దీని ద్వారా ఆత్మానుభూతి లభిస్తుంది. ఇందులో దేవతారాధనకు అవకాశమే లేదు.

21 ఆసనాలతో ప్రొటోకాల్ యోగా..

ఈ నెల 21న నిర్వహించనున్న యోగా డే వేడుకల్లో 21 ఆసనాలతో ప్రొటోకాల్ యోగా చేయనున్నారు. ఇందులో ఎనిమిదేళ్ల చిన్నారి నుంచి 80 ఏళ్ల వృద్ధుడి వరకు ఎవరైనా వేసేందుకు అనువుగా ఆసనాలుంటాయి. వీటితో అనేక ఆరోగ్య లాభాలుంటాయి.

ప్రార్థన: యోగాసనాలు వేయడానికి ముందు ప్రార్థన చేస్తారు. సమష్టిగా ఆలోచిద్దాం. సమష్టిగా నడుచుకుందాం. పూర్వీకులు, దేవతలు, ఇలా చేసే విజయం సాధించారు అని ప్రార్థన అర్థం. అనంతరం యోగసనాలు వేస్తారు. యోగసనాలు వేయడానికి ముందు నెక్ బెండింగ్, షోల్డర్ స్ట్రెచింగ్ అండ్ రొటేషన్, ట్రంక్ ట్విస్టింగ్ (మూవ్‌మెంట్), నీ మూవ్‌మెంట్ చేస్తారు. నెక్ బెండింగ్‌ను శీతలీకరణ వ్యాయామం అంటారు. దీనివల్ల స్పాండిలైటిస్, మెడ నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇందులో మూడు రకాల టెక్నిక్స్ ఉంటాయి. అప్ అండ్ డౌన్ మూవ్‌మెంట్, సైడ్ బెండింగ్, నెక్ రొటేషన్ చేస్తారు. షోల్డర్ స్ట్రెచింగ్ అండ్ రొటేషన్ వల్ల భుజాల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ట్రంక్ ట్విస్టింగ్ (మూవ్‌మెంట్) ద్వారా వెన్నెముక ఫ్లెక్సిబిలిటీ కలుగుతుంది. నీ మూవ్‌మెంట్ ద్వారా జాయింట్ పెయిన్స్ నుంచి ఉపశమనంతోపాటు నరాలు శక్తివంతంగా మారేందుకు ఉపకరిస్తాయి. ఆ తరువాత ఆసనాలు ప్రారంభమవుతాయి.

ఇవీ ఆసనాలు..

యోగాలో భాగంగా వేసే 21 ఆసనాలను ప్రొటోకాల్ యోగా అంటారు. ఇందులో వేసే ప్రతి ఆసనం ఆరోగ్యానికి మేలు చేస్తుంది ఆసనాలు, ప్రయోజనాలు చూద్దాం.

తాడాశానం/వృక్షాసనం: ఈ ఆసనం వేయడం వల్ల ఏకాగ్రత పెరుగుతుంది. నరాల శక్తిని పెంచేందుకు దోహదపడుతుంది.

పాద హస్తాసనం: రక్త ప్రసరణ మెరుగుపడేందుకు ఉపకరిస్తుంది. ఈ ప్రక్రియలో ఇబ్బందులు తొలగుతాయి.

అర్ధ చక్రాసనం: థైరాయిడ్ సమస్యతో బాధపడే వారికి ఉపయోగపడుతుంది. వెన్ను నొప్పి, ఆస్తమా నుంచి ఉపశమనాన్ని కలిగిస్తుంది.

త్రికోణాసనం: వెన్నెముక ఫ్లెక్సిబిలిటీకి ఉపయోగపడుతుంది. శరీరంలో అధికంగా ఉన్న కొవ్వును కరిగించడంలో ఉపకరిస్తుంది. అధిక బరువు, ఒబేసిటీ వంటి సమస్యలతో బాధపడే వారు నిపుణుల పర్యవేక్షణ లో ఈ ఆసనాన్ని వేస్తే మంచి ఫలితాన్ని పొందవచ్చు.

దండాసనం: కూర్చునే స్థితి సరిగా లేకపోతే అనేక వెన్ను సమస్యలు ఎదురవుతాయి. ఈ సమస్యలను నయం చేయడంలో ఈ ఆసనం ఉపయోగపడుతుంది.

భద్రాసనం/వజ్రాసనం: జీవక్రియ సాఫీగా జరిగేందుకు ఉపకరిస్తుంది. ఆధునిక జీవనశైలి, ఆహారపు అలవాట్లు వల్ల వస్తున్న జీర్ణ సంబంధిత సమస్యలను నియంత్రించడంలో ఈ ఆసనం కీలకంగా పనిచేస్తుంది.

అర్ధ ఉష్ట్రాసనం, ఉష్ట్రాసనం: ఈ రెండు ఆసనాలు ఊపిరితిత్తులు, ఆస్తమా సమస్యలతో బాధపడేవారికి మేలు చేస్తాయి. బ్రాంకైటిస్‌తో బాధపడే వారికి పరిష్కారం లభిస్తుంది.



వజ్రాసనం



శేతు బంధాసనం



అర్ధ ఉష్ట్రాసనం

శశాంకాసనం: జీర్ణక్రియను మెరుగుపర్చేందుకు, వెన్నెముకను సాగదీసేందుకు, మలబద్ధకం సమస్యను తొలగించేందుకు ఈ ఆసనం ఉపకరిస్తుంది.

ఉద్దాన మండూక ఆసనం: ప్రాణ వాయువును అధికంగా తీసుకునేందుకు, ఆక్సిజన్ శాతాన్ని పెంచేందుకు, భుజాలకు, మెడ కండరాలను శక్తివంతం చేసేందుకు వెన్నెముక, మెడ కండరాలను శక్తివంతం చేసేందుకు ఈ ఆసనాలు ఉపయోగపడతాయి.

వక్రాసనం: మధుమేహం సమస్యతో బాధపడే వారికి ఈ ఆసనం ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ సమస్యనుంచి బయటపడేస్తుంది.

మకరాసనం: ఒత్తిడి తొలగించేందుకు ఉపకరిస్తుంది. ఉద్యోగ, వ్యాపార ఒత్తిళ్లతో ఇబ్బందులు ఎదుర్కొనేవారు మంచి ఫలితాన్ని పొందవచ్చు.

భుజంగాసనం/శలభాసనం/శేతు బంధాసనం: ఈ మూడు ఆసనాల ద్వారా దీర్ఘకాలిక నడుమునొప్పి, వెన్నెముక సమస్యలు, సయాటికా నొప్పుల నుంచి ఉపశమనం పొందవచ్చు.

ఉద్దాన పాద ఆసనం/అర్ధ హల ఆసనం: గ్యాస్ట్రిక్ సమస్యల నుంచి ఉపశమనం కలిగించడంతోపాటు పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వు తగ్గించేందుకు దోహదపడతాయి.

పవన ముక్తాసనం: గ్యాస్ట్రిక్ సమస్యల నుంచి బయట పడేందుకు ఉపకరిస్తుంది.

శవాసనం: ఒత్తిడి నుంచి ఉపశమనం లభించడంతో పాటు బీపీ సమస్యను పూర్తిగా తగ్గించడంలో కీలకంగా పనిచేస్తుంది.


యోగాసనాలతో ఎంతో మేలు..

యోగసనాలతో అంగ సౌష్టవం ఏర్పడుతుంది, శరీరంలో అన్ని భాగాలకు రక్తప్రసరణ సాఫీగా జరుగుతుంది, నాడుల స్థితి, స్థాపక శక్తి పెరుగుతుంది. షట్ చక్రాలు ఉత్తేజితమవుతాయి, ఏకాగ్రత, ధైర్యం, గ్రహణ శక్తి పెరుగుతుంది. చిత్త చాంచల్యం, భయం, అలసత్వం నశిస్తాయి. ఆధ్యాత్మిక చింతన, ఆత్మవిశ్వాసం పెరుగుతాయి. నిశ్చలత్వం, ఆత్మానుభూతి, ధారణ శక్తి, సమాధిస్థితి సిద్ధిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

ఈ వ్యాధులకు చెక్..

దేహం, దేశం, వృత్తి, రుతువుల మార్పుల వల్ల వచ్చే అనేక సమస్యలను యోగాతో నయం చేయవచ్చు. విద్యార్థుల ఏకాగ్రతకు, ఒత్తిడిని తగ్గించేందుకు ఆసనాలు ఉపయోగపడతాయి. చదువులో ఏకగ్రత సాధించేందుకు తాటక క్రియ, సూత్ర నీతి ఉపకరిస్తాయి. ఈ రెండు క్రియలు సాధన చేయాలి. అనులోమ, వినులోమ ప్రాణాయామాలు చేయాలి.

శారీరక, మానసిక ఆరోగ్యానికి దోహదం



ప్రతిరోజూ యోగా చేయడం వల్ల అనేక అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. శరీరానికి, మనస్సుకు సాంత్వన లభిస్తుంది. దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలను కొన్ని యోగసనాల ద్వారా నయం చేసుకోవచ్చు. ఇంద్రియ నియంత్రణ సాధ్యపడుతుంది. నెగిటివ్ ఎనర్జీ తగ్గుతుంది. ప్రొటోకాల్ యోగసనాలతో దీర్ఘకాలం వేధించే అనేక ఇబ్బందులకు పరిష్కారం లభిస్తుంది. చిన్నారుల నుంచి వృద్ధులు వరకు ప్రతి ఒక్కరూ యోగాను సాధన చేయవచ్చు. కొన్నిరోజులు అలవాటు చేసుకుంటే మరింత ఇష్టపడతారు. యోగాకు ముందు, తరువాత అన్నట్టుగా మార్పులు స్పష్టంగా కనిపిస్తాయి. విద్యార్థులకు యోగాతో ఏకాగ్రత పెరుగుతుంది. ఒత్తిడికి దూరమై చదువులో రాణించే వీలుంటుంది. ఈ నెల 21న విశాఖలో నిర్వహించే యోగాంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.

- పైడం నాయుడు,
యోగ భారతి ట్రస్ట్ వ్యవస్థాపకులు

ఐటీఐ కౌన్సెలింగ్‌కు దరఖాస్తుల ఆహ్వానం

కంచరపాలెం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల్లో రెండో విడత ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్టు ఐటీఐల జిల్లా కన్వీనర్ జె.శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ నెల 20 నుంచి జూలై 15వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. జూలై 21, 22 తేదీల్లో ప్రభుత్వ ఐటీఐల్లో 23 నుంచి 25 వరకు ప్రైవేటు ఐటీఐలో కౌన్సెలింగ్ జరుగుతుందన్నారు.

అండర్ వాటర్‌లో యోగా



అండర్ వాటర్ యోగా చేస్తున్న డైవర్

ఎండాడ, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా స్కూబా డైవింగ్ ట్రైనర్ బలరాం నాయుడు ఆధ్వర్యంలో రుషికొండ తీరంలో గురువారం అండర్ వాటర్ యోగా సెషన్‌ను నిర్వహించారు. యోగాంధ్రలో పది మంది డైవర్లు అండర్ సీ యోగా చేస్తారన్నారు.

యోగా దినోత్సవానికి భారీగా తరలిరావాలి

- పురపాలక శాఖా మంత్రి నారాయణ

విశాఖపట్నం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): ఈనెల 21వ న నగరంలో జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి అన్ని ప్రాంతాల నుంచి భారీగా జనాలు తరలిరావాలని, ఇందుకు ప్రతి ఒక్కరు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని పురపాలక శాఖా మంత్రి పి.నారాయణ అన్నారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో గురువారం యోగా దినోత్సవ ఏర్పాట్లపై మంత్రులు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం తెల్లవారుజామున జరిగే కార్యక్రమం కావడంతో దూరప్రాంతాలనుంచి వచ్చేవారికి నగర శివారుల్లో వసతి ఏర్పాటుచేయాలన్నారు. కేటాయించిన కంపార్టుమెంట్లకు ఉదయం ఐదు గంటలకల్లా చేరుకునేలా చూడాలన్నారు. ప్రధానమంత్రి పాల్గొనే కంపార్టుమెంటుకు భద్రతాకారణాల రీత్యా ఉదయం 5.30 గంటల తరువాత అనుమతి ఉండదన్నారు. రెవెన్యూమంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమకు కేటాయించిన కంపార్టుమెంటుకు చేరుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. సమీక్షలో హోం, సాంఘిక, బీసీ సంక్షేమ, సమాచార, ఆరోగ్య, రోడ్లు, భవనాల శాఖామంత్రులు వంగలపూడి అనిత, డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, సవిత పార్థసారధి, సత్యప్రసాద్, బీసీ. జనార్దనరెడ్డి, మేరిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి నారాయణ, వేదికపై మంత్రులు సత్యప్రసాద్, సవిత, అనిత, జనార్దనరెడ్డి, తదితరులు

సమన్వయంతో గిన్నిస్ రికార్డుకు కృషి

సిరిపురం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): యోగాంధ్ర నిర్వహణలో ప్రతి ఒక్కరూ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి విజయవంతం చేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా శీబాల వీరాంజనేయస్వామి కోరారు. సమన్వయంతో పనిచేసి గిన్నిస్ రికార్డును సాధిద్దామని పిలుపునిచ్చారు.వీఎంఆర్డీఏ చిల్డ్రన్స్ థియేటర్‌లో గురువారం సాయంత్రం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. యోగాంధ్ర నోడల్ అధికారి ఎంటీ కృష్ణబాబు అధికారులు, వేదికల ఇన్‌చార్జిల విధులు వివరించారు. యోగా ప్రక్రియను పర్యవేక్షించేందుకు 2,600 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. జీసీసీ ఎండీ కల్పన, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ యోగాకు వచ్చే హాజరు శాతాన్ని నమోదు చేసే విధానం, స్కానింగ్ పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పి.నారాయణ, గుమ్మిడి సంధ్యారాణి, వంగలపూడి అనిత, కందుల దుర్గేశ్, కొలుసు పార్థసారధి, సత్యకుమార్‌యాదవ్, వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ వీరపాండియన్, జేసీ మయూర్ అశోక్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పేదింట సాహితీ కెరటం

- రచయిత ప్రసాద్‌కు కేంద్ర సాహిత్య యువ పురస్కారం





మైరావణ కవర్ పేజీ, రచయిత ప్రసాద్

అచ్యుతాపురం రూరల్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): నిరుపేద మత్స్యకార కుటుంబంలో పుట్టి ఇంటర్ తరువాత చదివించే స్తోమత లేదని తల్లిదండ్రులు చెప్పడంతో హైదరాబాద్ చేరుకున్నాడు. బార్‌లో ఏడాది పనిచేశాడు. ఆ డబ్బులతో జవహర్ లాల్‌నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో ఫైన్ ఆర్ట్స్ డిగ్రీ పూర్తిచేశాడు. ఖాళీ సమయంలో కలం పేరుతో మూడు నవలలు రాశాడు. అందులో 'మైరావణ' నవలకు ప్రతిష్ఠాత్మక కేంద్ర సాహిత్య యువ పురస్కారం దక్కింది. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం వాడరాంబిల్లికి చెందిన సూరాడ చంద్రరావు, నూకరత్నం దంపతులకు 2000 డిసెంబరు 12న జన్మించిన ప్రసాద్ 2018లో ఇంటర్ తరువాత చదివించే స్తోమత లేదని తల్లిదండ్రులు చెప్పడంతో హైదరాబాద్ వెళ్లి బార్‌లో పనిచేశాడు. ఆ సంపాదనతో 2019లో జేఎన్‌టీయూలో ఫైన్ ఆర్ట్స్‌లో చేరి డిగ్రీ పూర్తిచేశాడు. ప్రస్తుతం గుజరాత్ రాష్ట్రం బరోడాలో ఎంఏ ఆర్కియాలజీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు.

మత్స్యకారుల చరిత్రకు అద్దం పట్టే 'మైరావణ'

స్వగ్రామంలో వరుసకు బాబాయి అయిన సూరాడ గోవింద ఫైన్ ఆర్ట్స్‌లో, సినీ గాయకుడిగా పేరు సాధించడంతో తాను ఏదైనా సాధించాలనే తపనతో పుస్తక పఠనం, ఆర్ట్లు వేయడం, నటించడం, మిమిక్రీ చేసేవాడు. ఏదో ఒక కథను రాస్తూ సహచరులకు వినిపించేవాడు.హైదరాబాద్‌లో ఉండగా రచనలు చేసేవాడు. ప్రసాద్ సూరి కలం పేరిట మైనేమ్‌ఈజ్ చిరంజీవి నవల రాశాడు. చాయా పబ్లికేషన్ విడుదల చేసిన ఈ నవలకు ఆదరణ లభించడంతో మైరావణ నవలను రాశాడు. పెద్దలు చెప్పిన పూర్వీకుల చరిత్రను కథగా మలిచాడు. మత్స్యకార కుటుంబ జీవన విధానంతో పాటు వాడబలిజ కుటుంబాలు ఎలా ఆవిర్భవించాయో కథగా, ఫిక్షనల్ క్యారక్టర్‌లుగా చూపించి పాఠకులను కట్టి పడేశాడు. పూర్వీకులు బర్మా, రంగూన్‌లో బతికారని, నాగార్జునసాగర్ డ్యామ్ నిర్మాణానికి కూలీలుగా వలస వచ్చారని, మొదట మైలపిల్లి మైరావుడు వల తయారు చేశాడని, అప్పటి నుంచి తాము చేపలు పట్టడం ప్రారంభించామని తెలుసుకున్న ప్రసాద్ అదే కథను కల్పిత పాత్రలతో మైరావణ నవల రాశాడు.

ఐదు లక్షల మందికి స్నాక్స్

పదివేల మంది పౌరసరఫరాల శాఖ సిబ్బందికి బాధ్యతలు



స్నాక్స్ ప్యాక్ చేస్తున్న సిబ్బంది

విశాఖపట్నం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): విశాఖలో శనివారం నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనే ఐదు లక్షలమందికి స్నాక్స్ పంపిణీ చేయనున్నారు. యోగాసనాలు పూర్తి చేసి, తిరిగి ఇళ్లకు వెళ్లేటప్పుడు ప్రతి ఒక్కరికి స్నాక్స్‌తో కూడిన ప్యాకెట్ అందజేస్తారు. ఇందులో వాటర్‌బాటిల్, రెండు టాటాగ్లూకోజ్ ప్యాకెట్లు, బిస్కెట్ ప్యాకెట్, కేక్, అరటిపండు, బత్తాయి ఉంటాయి. ఆర్కేబీచ్ నుంచి భీమిలి వరకు యోగాసనాలు వేసేవారికి వీటిని పంపిణీ చేసేందుకు 26 జిల్లాలకు చెందిన డీఎస్‌వోలు, సుమారు పదివేల మంది సిబ్బందిని నియమించారు. వారికి జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసి పాసులు జారీచేశారు. వీరికి సహాయపడేందుకు నగరంలోని 600 మంది డీలర్లను నియమించారు. స్నాక్స్ పంపిణీపై గురువారం విశాఖ, శ్రీకాకుళం డీఎస్వోలు వి.భాస్కర్, ఎస్.సూర్యప్రకాష్‌లు సమీక్షించారు.

పీజీ లాసెట్‌లో శ్రావ్యకు నాల్గో ర్యాంకు



అక్కయ్యపాలెం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): ఏపీ పీజీ లాసెట్ ఫలితాల్లో కైలాసపురం శాంతినగర్ ప్రాంతానికి చెందిన గొర్లి శ్రావ్య రాష్ట్రస్థాయి నాల్గో ర్యాంకు సాధించింది. గీతం వర్సిటీలో బీఏ ఎల్‌ఎల్‌బీ చదువుకున్న శ్రావ్య తండ్రి చందు విశాఖ పోర్టు ట్రస్ట్‌లో పని చేస్తున్నారు. తల్లి పార్వతి గృహిణి, సోదరి సింధు మోర్గాన్‌లో పనిచేస్తున్నారు. జూనియర్ సివిల్ జడ్జిని కావడమే తన ధ్యేయమని శ్రావ్య చెప్పారు.

యోగాంధ్రకు 1,200 మంది ట్రైనర్స్

విశాఖపట్నం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ యోగా యోగా వేడుకల్లో భాగంగా ఈ నెల 21న నిర్వహించే కార్యక్రమంలో యోగాసనాలు వేసేందుకు అవసరమైన సహకారాన్ని అందించేందుకు ప్రతి కంపార్ట్‌మెంట్‌లో ముగ్గురు యోగా ట్రైనర్స్ ఉంటారు. మొత్తంగా 1200 మంది ట్రైనర్స్‌ను ఏయూ యోగా డిపార్ట్‌మెంట్ అధికారులు నియమించారు. యోగా కోర్సులు పూర్తి చేసిన వారిని ఎంపిక చేసి ప్రొటోకాల్ యోగాసనాలపై శిక్షణ ఇచ్చారు.ఒక్కో కంపార్ట్‌మెంట్‌లో ఇన్‌స్ట్రక్టర్, ఇద్దరు సాధకులు (డెమోనిస్ట్రేటర్స్) ఉంటా రు.

45 నిమిషాలు.. 25 ఆసనాలు..

యోగా వేడుకల్లో 45 నిమిషాలు ఆసనాలు వేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. మొత్తం 25 ఆసనాలు ఉంటాయని అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్.తులసీరావు తెలిపారు. దీనినే కామన్ ప్రొటోకాల్ యోగా అంటారన్నారు. యోగా ఒక్కరోజు చేసి ఆపకూడదు. ప్రతిరోజూ చేయడం వల్ల ఎంతో మేలు కలుగుతుందని, అనేక అనారోగ్య సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇంట్లో చేసుకునే అవకాశం ఉంది. పిల్లలు, వృద్ధులు, మహిళలు, ఉద్యోగులు అంతా యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని తులసీరావు పిలుపునిచ్చారు.

వారసత్వ, సాంస్కృతిక సంపద యోగా

- జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీబాల వీరాంజనేయస్వామి
- ఆర్‌కే బీచ్‌లో సందడిగా యోగాంధ్ర వాకథాన్

బీచ్ రోడ్డు, జూన్ 19, (ఆంధ్రజ్యోతి): దేశ వారసత్వ సాంస్కృతిక సంపదైన యోగాను ప్రపంచమంతా అనుసరిస్తోందని, తద్వారా సమగ్ర, ప్రశాంత, సంతృప్తికరమైన జీవనశైలి వైపు పయనిస్తోందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. ఆర్‌కే బీచ్ రోడ్డులో గురువారం ఉదయం అంతర్జాతీయ యోగా దినోత్సవం యోగాంధ్ర వేడుకల్లో భాగంగా యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో యోగా భాగం కావాలని సూచించారు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. ప్రజలు యోగా సాధనను ప్రతిరోజూ ఆచరించేలా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని చరిత్రలో నిలిచిపోయేలా యోగాంధ్ర 2025న రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహిస్తోందన్నారు. అనంతరం ఆంధ్ర విశ్వవిద్యాలయం కన్వెన్షన్ హాల్ నుంచి విశ్వప్రియ ఫంక్షన్ హాల్ వరకు వాకథాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, సత్యకుమార్, సవిత, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పరశురామురాజు, ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.



వాకథాన్‌లో మంత్రులు బాలవీరాంజనేయస్వామి, సవిత, సత్యకుమార్, జనార్దనరెడ్డి